https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**2న రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన**

- మదనపల్లెలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- 29వ తేదీ పల్లె పండుగ, 30న విజయవాడలో ఇళ్లపట్టాల పంపిణీ
- 5 రోజులపాటు వరుస కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

- వివరాలు 4లో..




# రాష్ట్రంలో పెట్టుబడుల జోరు

- రూ.22,177 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం
- 19,739 ఉద్యోగావకాశాలకు గ్రీన్ సిగ్నల్
- తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమండ్రిలో కొత్త పోలీస్ కమిషనరేట్లు
- మచిలీపట్నంలో రూ.8,000 కోట్లతో గోవా షిప్‌యార్డ్
- ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ/ డీఆర్ పెంపు
- న్యాయాధికారుల పదవీ విరమణ వయసు 62కు పెంపు

2

*రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. పరిశ్రమలు, ఇంధనం, రెవెన్యూ, హోం, ఆర్థిక శాఖలతోపాటు పలు కీలక శాఖలకు సంబంధించిన నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 21వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎసఐపీబీ) సిఫారసుల మేరకు వివిధ రంగాలకు చెందిన పెట్టుబడి ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొత్తం రూ.22,177.84 కోట్ల పెట్టుబడులు, 19,739 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అమలు కానున్నాయి. మౌలిక వసతులు, పెట్టుబడుల రంగంలో రూ.8,000 కోట్లు, 3,000 ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, ఇందులో రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో షిప్‌యార్డ్ ఏర్పాటుకు కీలక అనుమతి లభించింది. ఇది రాష్ట్ర సముద్ర మౌలిక వసతులు, నౌకా నిర్మాణ సామర్థ్యాలను బలోపేతం చేయనుంది.*




# 2027లోగా హంద్రీనీవా పనులు పూర్తి

4

**- క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు ఆదేశం**

హంద్రీనీవా సుజల స్రవంతి పనులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. 2027లోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హంద్రీనీవా సుజల స్రవంతి, శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సీఎం అడిగారు. హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్-2 పనుల పురోగతి, శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ, పనుల పూర్తిపై ఆరా తీశారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2లో మిగిలిన పనులకు రూ.1,323.75 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

# అమరావతిలో ప్రపంచస్థాయి నేత్ర వైద్య కేంద్రం



- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పాన్ ఐఐటీ నిపుణులు
- అమరావతిలో ఎల్వీ ప్రసాద్ ఐ సంస్థకు సీఎం చంద్రబాబు భూమి పూజ


*రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక సంస్థకు అడుగులుపడ్డాయి. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం భూమిపూజ చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులను ప్రారంభించారు. సుధా, వెంకట్ జాస్తి క్యాంపస్ పేరుతో 12 ఎకరాల్లో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌ను నిర్మించనున్నారు.*

5

# వర్షాలు.. వరదలపై నిఘా!

- తుపాను ముప్పుపై కలెక్టర్లూ అప్రమత్తం
- సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ఆకస్మిక వరద ముప్పున్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని దిశానిర్దేశం

9




4

## లోకేష్ ఢిల్లీ, అహ్మదాబాద్ పర్యటన

*విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈనెల 24, 25 తేదీల్లో ఢిల్లీ, అహ్మదాబాద్‌లో పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక వర్గాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగనుంది.*



8

*విజయవాడ భవానీపురంలో దూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణహితంగా రూపొందించిన 72 అడుగుల శ్రీ పంచముఖ వరసిద్ధి మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.*

# విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



- అవగాహన, గైడెన్స్ కోసం మిషన్ మోడ్‌లో కార్యక్రమం
- 935 పాఠశాలల్లో 4.47 లక్షల మందికి యోగా శిక్షణ
- టెన్త్, ఇంటర్‌లో 90 శాతం ఫలితాలే లక్ష్యమని దిశానిర్దేశం
- విద్యాశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

వివరాలు 6లో..



# రాష్ట్రంలో పెట్టుబడుల జోరు

- రూ.22,177 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం
- 19,739 ఉద్యోగావకాశాలకు గ్రీన్ సిగ్నల్
- తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమండ్రిలో కొత్త పోలీస్ కమిషనరేట్లు
- మచిలీపట్నంలో రూ.8,000 కోట్లతో గోవా షిప్‌యార్డ్
- ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ/ డీఆర్ పెంపు
- న్యాయాధికారుల పదవీ విరమణ వయసు 62కు పెంపు






అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో 1394వ (57వ) మంత్రి మండలి సమావేశం జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. పరిశ్రమలు, ఇంధనం, రెవెన్యూ, హోం, ఆర్థిక శాఖలతోపాటు పలు కీలక శాఖలకు సంబంధించిన నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### రూ.22,177 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

21వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎసఐపీబీ) సిఫారసుల మేరకు వివిధ రంగాలకు చెందిన పెట్టుబడి ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొత్తం రూ.22,177.84 కోట్ల పెట్టుబడులు, 19,739 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అమలు కానున్నాయి. మౌలిక వసతులు, పెట్టుబడుల రంగంలో రూ.8,000 కోట్లు, 3,000 ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, ఇందులో రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో షిప్‌యార్డ్ ఏర్పాటుకు కీలక అనుమతి లభించింది. ఇది రాష్ట్ర సముద్ర మౌలిక వసతులు, నౌకా నిర్మాణ సామర్థ్యాలను బలోపేతం చేయనుంది. ఇంధన రంగంలో రూ.5,176.56 కోట్లు, 2,240 ఉద్యోగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. శ్రీసత్యసాయి జిల్లాలో 675 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు, వైఎస్సార్ కడప, కర్నూలు జిల్లాల్లో సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు, నంద్యాల జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టు ఇందులో ఉన్నాయి.

పరిశ్రమలు, వాణిజ్య రంగంలో రూ.4,332.49 కోట్లు, 4,885 ఉద్యోగాలకు ఆమోదం లభించింది. పల్నాడు జిల్లాలో మై హోమ్ ఇండస్ట్రీస్ రూ.3,000 కోట్ల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు, కుప్పంలో ఎంఏఎఫ్ క్లోతింగ్ ప్రాజెక్టుతోపాటు ఫార్చ్యూన్ 500 సంస్థ కేటర్‌పిల్లర్ రూ.100 కోట్ల ప్రారంభ పెట్టుబడితో రాష్ట్రంలో అడుగుపెట్టనుంది. అగర్వాల్ ఫౌండ్రీస్, దాల్మియా సిమెంట్ తదితర సంస్థల విస్తరణ ప్రతిపాదనలకూ ఆమోదం లభించింది. ఆహార శుద్ధి రంగంలో రూ.3,734.18 కోట్లు, 2,113 ఉద్యోగాలు, ఐటీ-ఎలక్ట్రానిక్స్ రంగంలో రూ.526.25 కోట్లు, 5,736 ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టులకు క్యాబినెట్ ఓకే చెప్పింది. విశాఖపట్నంలో డెలాయిట్ ఐటీ/ ఐటీఈఎస్ క్యాంపస్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ ఏఐ-టెక్ ట్రైనింగ్ సెంటర్‌తోపాటు అమరావతిలో క్వాంటమ్ టెక్నాలజీ ప్రాజెక్టులకు అనుమతి లభించింది. పర్యాటక రంగంలో రూ.408.26 కోట్లు, 1,765 ఉద్యోగాలకు సంబంధించిన హాస్పిటాలిటీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. తిరుపతి, అమరావతి, కడపలో కొత్త హోటళ్లు, రిసార్టుల ఏర్పాటుతో రాష్ట్ర పర్యాటక మౌలిక వసతులు మరింత విస్తరించనున్నాయి.

### మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డ్

గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్‌కు 400 ఎకరాల భూమిని ఫెయిర్ మార్కెట్ విలువలో 2 శాతం వార్షిక అద్దె రుసుముతో, ప్రతి సంవత్సరం 5 శాతం పెంపుతో కేటాయించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇందులో 19 ఎకరాల వాటర్‌ఫ్రంట్ భూమికి 50 శాతం ప్రీమియం, 5 సంవత్సరాల మారటోరియం, 30 సంవత్సరాల లీజు కాలం తదితర అంశాలకు కూడా ఆమోదం తెలిపింది. మచిలీపట్నం పోర్టులో గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.8,000 కోట్ల పెట్టుబడితో బ్రౌన్‌ఫీల్డ్ నౌకానిర్మాణం, నౌకా మరమ్మతుల కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టును 400 ఎకరాల వాటర్‌ఫ్రంట్ భూమిలో, సుమారు 1.7 కిలోమీటర్ల వాటర్‌ఫ్రంట్‌తో అభివృద్ధి చేయనున్నారు. రక్షణ, కోస్ట్‌గార్డ్ నౌకల నిర్మాణంతోపాటు వాణిజ్య,

(తరువాయి 3లో..)



# రాష్ట్రంలో పెట్టుబడుల జోరు

(2వ పేజీ తరువాయి.. )

ఎగుమతి నౌకానిర్మాణం, నౌకా మరమ్మతుల కార్యకలాపాలు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 5-8 సంవత్సరాల కాలంలో సుమారు 8,000 ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఇందులో 3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష ఉద్యోగాలుంటాయి. ప్రాజెక్టుకు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి సుమారు రూ.2,324.17 కోట్ల ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీని సిఫారసు చేసింది. ఇది మొత్తం పెట్టుబడిలో సుమారు 29.05 శాతానికి సమానం. ఇందులో 20 శాతం క్యాపిటల్ ఇన్వెస్టుమెంట్ సబ్సిడీ, డీకార్బనైజేషన్ సాయం, విద్యుత్ టారిఫ్ సబ్సిడీ, 100 శాతం విద్యుత్ డ్యూటీ మినహాయింపు, రాయితీ పారిశ్రామిక నీరు, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రోత్సాహకాలున్నాయి. ఈ ప్రాజెక్టుతో మచిలీపట్నం నౌకానిర్మాణం, నౌకా మరమ్మతుల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందడంతోపాటు, ఆంధ్రప్రదేశ్‌లో మారిటైమ్, పోర్ట్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

### నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లకు ఆమోదం

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతల పరిరక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, వివిధ పోలీసు విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరం కేంద్రాలుగా నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణీకరణ, జనాభా పెరుగుదలతోపాటు వాణిజ్య, పారిశ్రామిక, రవాణా, అభివృద్ధి కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ కమిషనరేట్ల ఏర్పాటు ద్వారా ఏకీకృత కమాండ్-కంట్రోల్ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ప్రతి కమిషనరేట్‌కు ఐజీపీ/ డీఐజీపీ స్థాయి అధికారి కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా వ్యవహరిస్తారు. బీఎన్‌ఎస్‌ఎస్, 2023లోని సెక్షన్ 14(6) ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలు కూడా వీరికి కల్పించనున్నారు. రాజమహేంద్రవరం కమిషనరేట్ మూడు టెరిటోరియల్ జోన్లతో ఏర్పాటు కానుండగా, గుంటూరు కమిషనరేట్ గుంటూరు, గుంటూరు రూరల్, అమరావతి క్యాపిటల్ రీజియన్, తెనాలి అనే నాలుగు జోన్లతో ఏర్పాటు కానుంది. తిరుపతి కమిషనరేట్ తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీసిటీ అనే నాలుగు టెరిటోరియల్ జోన్లతో ఏర్పాటు కాగా, కర్నూలు కమిషనరేట్ కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ అనే ఐదు సబ్ డివిజన్లతో రెండు టెరిటోరియల్ జోన్లుగా ఏర్పాటు కానుంది. ఇప్పటికే మంజూరైన పోలీసు కేడర్ బలాన్ని పునర్విభజన ద్వారా వినియోగిస్తూ ఈ నాలుగు కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేయనున్నారు.

### ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ/డీఆర్ పెంపు

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 01.07.2024 నుంచి 2.73 శాతం, 01.01.2025 నుంచి 1.82 శాతం చొప్పున రెండు విడతల డీఏ/ డీఆర్‌లను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన ఉత్తర్వులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం 7వ కేంద్ర వేతన సంఘం ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్‌ను పెంచిన నేపథ్యంలో, 11వ వేతన సవరణ సంఘం సిఫారసుల ప్రకారం కన్వర్షన్ ఫార్ములాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ డీఏ/ డీఆర్ పెంపు వర్తించనుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2026 జీతంనుంచి ఈ పెంపు నగదు ప్రయోజనం అమల్లోకి రానుంది. 01-07-2024 నుంచి రావాల్సిన డీఏ బకాయిల్లో 10 శాతాన్ని ఏప్రిల్ 2027లో, మిగిలిన 90 శాతాన్ని జూన్, ఆగస్టు, అక్టోబర్ 2027లో మూడు సమాన వాయిదాల్లో చెల్లిస్తారు. అదేవిధంగా, 01-01-2025 నుంచి రావాల్సిన బకాయిల్లో 10 శాతాన్ని జనవరి 2028లో, మిగిలిన 90 శాతాన్ని మార్చి, మే, జులై 2028లో మూడు సమాన వాయిదాల్లో చెల్లించనున్నారు. ఈ డీఏ/ డీఆర్ బకాయిల చెల్లింపుల వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై పడే మొత్తం ఆర్థిక భారం సుమారు రూ.4,556 కోట్లుగా ఉంది.



### న్యాయాధికారుల పదవీ విరమణ వయసు పెంపు

న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు, 31.03.2026 నుంచి అమల్లోకి వచ్చేలా పెంచేందుకు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (రెగ్యులేషన్ ఆఫ్ ఏజ్ ఆఫ్ సూపరాన్యుయేషన్) చట్టం, 1984లో సవరణలు చేయడానికి ఉద్దేశించిన ముసాయిదా ఆర్డినెన్సుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### ప్రాసిక్యూషన్ సర్వీస్ పునర్వ్యవస్థీకరణ

భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్‌ఎస్‌ఎస్), 2023కు అనుగుణంగా ఏపీ రాష్ట్ర ప్రాసిక్యూషన్ సర్వీస్‌ను పునర్వ్యవస్థీకరించేందుకు 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రాసిక్యూషన్ సర్వీస్ రూల్స్, 2026' ముసాయిదా నిబంధనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రాసిక్యూషన్ శాఖలో అదనపు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సూపర్‌న్యూమరరీ పోస్టు ఏర్పాటుతోపాటు, ప్రస్తుత పోస్టుల రీడిజిగ్నేషన్ చేపట్టనున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను 30 శాతం ప్రత్యక్ష నియామకం, 70 శాతం పదోన్నతి ద్వారా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను 100 శాతం ప్రత్యక్ష నియామకం ద్వారా భర్తీ చేయనున్నారు.

### ఇంధన రంగంలో కీలక నిర్ణయాలు

రాష్ట్ర డిస్కామ్‌ల తరపున విద్యుత్ నిల్వ సామర్థ్యాన్ని సమకూర్చుకునేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇందులో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి 1,344 మెగావాట్/10,752 మెగావాట్ అవర్స్ పంప్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని 40 సంవత్సరాల కాలానికి, అలాగే అర్హత కలిగిన పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టుల నుంచి 500 మెగావాట్ల ఎనర్జీ స్టోరేజ్ సామర్థ్యాన్ని పారదర్శక పోటీ బిడ్డింగ్ విధానంలో నాలుగేళ్ల కాలానికి సమకూర్చుకోవడం ఉంది. అన్నమయ్య జిల్లా కొమ్మూరులో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కు కేటాయించిన 2000 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టును రద్దు చేయడానికి కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వివిధ జిల్లాల్లో సోలార్, విండ్-సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టులకు సామర్థ్య కేటాయింపులతోపాటు, ఏపీపీఎఫ్‌సీఎల్‌కు వేర్వేరు బ్యాంకుల నుంచి టర్మ్ లోన్లు తీసుకునేందుకు వేల కోట్ల రూపాయల ప్రభుత్వ హామీలకు కూడా ఆమోదం లభించింది.

### రెవెన్యూ శాఖ -భూ కేటాయింపులు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 1,618.265 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం నుంచి భీమునిపట్నం వరకు ప్రతిపాదిత బీచ్ శాండ్ మినరల్స్ మైనింగ్ ప్రాజెక్టు కోసం అవసరమైన పరిహార వనీకరణ భూమి బ్యాంకు ఏర్పాటు చేయడం దీని ఉద్దేశ్యం. వైఎస్సార్ కడప జిల్లాలో 783.47 ఎకరాల ప్రభుత్వ భూమిని 1000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు కోసం ఏపీఎస్‌పీసీఎల్‌కు కేటాయించేందుకు, శ్రీ సత్యసాయి జిల్లాలో 623.60 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్క్ కోసం ఏపీఐఐసీకి కేటాయించేందుకు కూడా ఆమోదం లభించింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 102.85 ఎకరాల ప్రభుత్వ భూమిని కృష్ణా యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి బదలాయించేందుకు, తిరుపతిలో ఇస్కాన్ ఆధ్వర్యంలో వేదిక్ కల్చరల్ అండ్ స్పిరిచువల్ సెంటర్ ఏర్పాటుకు 8.25 ఎకరాల భూమి కేటాయింపునకు కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే, జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలకు ఇచ్చిన భూమి లీజు కాలాన్ని 33 సంవత్సరాల నుంచి 66 సంవత్సరాలకు పొడిగించేందుకు కూడా ఆమోదం లభించింది.

### అమరావతిలో మౌలిక వసతులు, శాసనసభ భవనం

అమరావతి రాజధాని నగర పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం, గతంలో మంజూరైన రూ.904 కోట్లకు బదులుగా రూ.1,548.98 కోట్ల సవరించిన పరిపాలనా అనుమతికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ పనుల పరిధిలో నీటి సరఫరా 76.02 కిలోమీటర్లు, సీవరేజ్ 30.16 కిలోమీటర్లు, స్టార్మ్ వాటర్ నెట్‌వర్క్ 309.30 కిలోమీటర్లు, రహదారులు 69.68 కిలోమీటర్ల మేర పెంచడంతోపాటు 2,597 స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు చేయనున్నారు. అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ సూపర్ బ్లాక్ 'ఈ'లో శాసనసభ భవనం నిర్మాణ పనులకు రూ.661 కోట్ల పరిపాలనా అనుమతికి కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గతంలో మంజూరైన రూ.798 కోట్ల అనుమతిని రద్దు చేసి, ఈ పనులను డిజైన్-బిల్డ్ ఐటమ్ రేట్ కాంట్రాక్ట్ విధానంలో చేపట్టనున్నారు.

### ఆహార శుద్ధి, ఐటీ రంగాల్లో పెట్టుబడులు

ఆహార శుద్ధి, పానీయాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల రంగాల్లో పలు పెట్టుబడి ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. నెల్లూరు జిల్లాలో ఎగ్ ప్రాసెసింగ్ యూనిట్, ఫీడ్ మిల్, అనంతపురం జిల్లాలో చికెన్ ప్రాసెసింగ్ యూనిట్, చిత్తూరు జిల్లాలో మల్టీ-కమోడిటీ ప్రాసెసింగ్ యూనిట్లతో సమగ్ర ఫుడ్ పార్క్, తిరుపతి జిల్లా శ్రీసిటీలో కెల్లాగ్స్ ఇండియా ప్రాసెసింగ్ యూనిట్ విస్తరణ, విజయనగరం జిల్లాలో హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ పానీయాల తయారీ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. ఐటీ రంగంలో, విశాఖపట్నంలో ముత్తూట్ ఫిన్‌కార్ప్‌కు ఏఐ ఇంటిగ్రేటెడ్ హబ్ ఏర్పాటుకు 3 ఎకరాల భూమి కేటాయింపు, డెలాయిట్‌కు రూ.43.75 కోట్ల పెట్టుబడితో ఐటీ/ ఐటీఈఎస్ క్యాంపస్ ఏర్పాటుకు టైలర్-మేడ్ ప్రోత్సాహకాలు మంజూరు చేసేందుకు ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ కింద ఫోటాన్‌కోర్ సిస్టమ్స్, వెరిడేటా హెల్త్, క్వాన్‌ఫ్లుయెన్స్, ట్రైక్వాంటా ల్యాబ్స్, క్వాంటమ్ కోడాన్, శ్రిష్టి క్వాంటమ్, ఆరోహాక్ టెక్నాలజీస్ సంస్థల ప్రతిపాదనలకు కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### పర్యాటక రంగంలో కొత్త హోటళ్లు

అమరావతిలో కోర్ట్‌యార్డ్ బై మారియట్ బ్రాండ్ కింద ఫోర్ స్టార్ హోటల్, కడప జిల్లాలో రీజెంటా బై రాయల్ ఆర్కిడ్స్ బ్రాండ్ కింద త్రీ స్టార్ హోటల్, తిరుపతి రేణిగుంటలో ఐటీసీ ఎపిక్ కలెక్షన్ బ్రాండ్ కింద ఫైవ్ స్టార్ హోటల్ అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే, గుంటూరు జిల్లా అమరావతిలో క్రౌన్ ప్లాజా అండ్ హాలిడే ఇన్ బ్రాండ్ కింద ఫైవ్ స్టార్ ట్విన్ హోటల్ ప్రాజెక్టుకు సంబంధించిన సవరణలకు కూడా ఆమోదం లభించింది.

### సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల విధానం

రాష్ట్రంలో ప్రభుత్వ సమాచారాన్ని, ప్రజా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు విశ్వసనీయమైన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను గుర్తించి, ధృవీకరించి, ఎంప్యానెల్ చేసే విధంగా ప్రత్యేక విధానాన్ని రూపొందించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్‌లోని కంటెంట్ క్రియేటర్లకు ఈ విధానం వర్తించనుంది. ప్రారంభ ఎంప్యానెల్‌మెంట్ ఒక ఏడాది ఉండగా, సంతృప్తికరమైన పనితీరు ఆధారంగా మరో రెండు సంవత్సరాల వరకు పొడిగించే అవకాశం ఉంటుంది.

### ఇతర కీలక నిర్ణయాలు

సహకార చక్కెర కర్మాగారాల ఆర్థిక సమస్యల పరిష్కారానికి సంబంధించి మంత్రుల బృందం చేసిన సిఫారసులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇందులో చోడవరం కో-ఆపరేటివ్ షుగర్స్‌కు రుణ సాయం, పనిచేయని మూడు కర్మాగారాలను ఉద్యోగులకు వీఆర్‌ఎస్ కల్పిస్తూ లిక్విడేషన్ చేయడం వంటివి ఉన్నాయి. హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ఫేజ్-2 కింద పలు పనులకు సవరించిన పరిపాలనా అనుమతులకు ఆమోదం లభించింది. పోలవరం ఎడమ ప్రధాన కాలువలో సూపర్ పాసేజీల నిర్మాణ పనులను కొనసాగిస్తున్న సంస్థకే అప్పగించేందుకు కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.



చైతన్యరథం




# 2027లోగా హంద్రీనీవా పనులు పూర్తి

**- క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు ఆదేశం**

అమరావతి (చైతన్య రథం): హంద్రీనీవా సుజల స్రవంతి పనులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. 2027లోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హంద్రీనీవా సుజల స్రవంతి, శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సీఎం అడిగారు. హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్-2 పనుల పురోగతి, శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ, పనుల పూర్తిపై ఆరా తీశారు.

హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2లో మిగిలిన పనులకు రూ.1,323.75 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులను 2027నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి మండిపల్లికి స్పష్టం చేశారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్‌కు సంబంధించి 490-535 కిలోమీటర్ల వరకు సుమారు రూ.350 కోట్ల విలువైన పనులు కూడా సమగ్రంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

పనులు పూర్తయితే హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా తాగునీరు, సాగునీటి అవసరాలు తీరడంతోపాటు సుమారు 25 వేల ఎకరాల ఖాళీ చెరువులను నింపి ప్రజలకు నీటి భరోసా కల్పించేందుకు అవకాశం ఉంటుందని మంత్రి మండిపల్లి తెలిపారు. శ్రీనివాసపురం, అడవిపల్లి రిజర్వాయర్లను హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్‌తో అనుసంధానం చేసి, మార్గమధ్యంలోని



చెరువులను నింపేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

హెచ్ఎన్ఎస్ఎస్ పనులకు ప్రాధాన్యమిస్తూ నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

### స్థానిక ఎన్నికలపై సీఎం దిశానిర్దేశం

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు బాగా పడుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. పంటలు వేసేందుకు రైతులను ప్రోత్సహించాలని.. వారికి అవసరమైన విత్తనాలు ఇవ్వాలని ఆదేశించారు. మదనపల్లిలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను అక్టోబర్ 2న శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు ఈ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకుని రావాలని.. మూడు పార్టీల మధ్య ఐక్యత ఉండాలని సూచించారు.

తొలిదశలో మున్సిపాలిటీలు, రెండో దశలో జెడ్పీటీసీ ఎన్నికలు, మూడో దశలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడులు, శాప్ కార్యాలయంపై దాడులు చేసింది ఒకరేనని.. ఎక్కడికి వెళ్లినా 100మంది రౌడీషీటర్లను వెంటేసుకుని వెళు తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ బెంగళూరులో కూర్చొని రౌడీ షీటర్లను, క్రిమినల్స్‌ను పంపి నేరాలు చేయిస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల ముసుగులో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే పరిహారం వసూలు చేసే విధంగా చట్టం తీసుకురావాలని డీజీపీకి సీఎం చంద్రబాబు సూచించారు.

## రైలు ఢీకొని నలుగురి మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్య రథం): శ్రీకాకుళం జిల్లా టెక్కలి సమీపంలో రైలు ఢీకొని నలుగురు విద్యార్థులు మృతి చెందడంపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైలు ఢీకొని విశాఖరావు, దిలీప్ కుమార్, శివ, శరత్‌కుమార్ అనే నలుగురు విద్యార్థులు మృతి చెందడం విషాదకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఘటనపై అధికారులను అడిగి సీఎం చంద్రబాబు వివరాలు తెలుసుకున్నారు. రైలు రాకను గమనించలేకపోవడంతో ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారు. ప్రమాదంలో సాల్మన్‌రాజ్ అనే మరో విద్యార్థి గాయపడ్డారని, అతనికి ప్రస్తుతం టెక్కలి డీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. సాల్మన్‌రాజుకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, మద్దతుగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

## లోకేష్ ఢిల్లీ, అహ్మదాబాద్ పర్యటన

అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈనెల 24, 25 తేదీల్లో ఢిల్లీ, అహ్మదాబాద్‌లో పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక వర్గాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగనుంది.

### ఢిల్లీలో 'ఫైర్‌సైడ్ చాట్'

24న ఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే 'ఫైర్‌సైడ్ చాట్' కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విద్య, ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు తదితర అంశాలపై లోకేష్ తన అభిప్రాయాలను వెల్లడించనున్నారు.

### అహ్మదాబాద్‌లో పెట్టుబడుల రోడ్‌షో

24న ఢిల్లీనుంచి బయలుదేరి.. రాత్రికి అహ్మదాబాద్ చేరుకుంటారు. 25న అహ్మదాబాద్‌లో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026లో భాగంగా ఏపీ ఈడీబీ ఆధ్వర్యంలో నిర్వహించే పెట్టుబడుల రోడ్‌షోలో లోకేష్ పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న పారిశ్రామిక మౌలిక వసతులు, అనుకూల విధానాలను పారిశ్రామికవేత్తలకు వివరించి ఏపీకి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన ప్రయత్నించనున్నారు

# 2న రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన

- **మదనపల్లెలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు**
- **29వ తేదీ పల్లె పండుగ, 30న విజయవాడలో ఇళ్లపట్టాల పంపిణీ**
- **5 రోజులపాటు వరుస కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): రాయలసీమ దశ దిశ మార్చే హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రారంభించనుంది. మదనపల్లెలో అక్టోబర్ 2న కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ఈ ప్రాజెక్టును ప్రారంభిచనున్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకం కింద రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు వివిధ రూపాల్లో ఇవ్వనుంది. వీటికితోడు మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా రానున్నాయి. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర కృషితో, కేంద్రంతో సమన్వయంతో ఈ ప్రాజెక్టును సాధించారు. దీని ద్వారా కరువు పీడిత ప్రాంతాల్లో హార్టికల్చర్ రంగానికి ఊతం ఇచ్చే కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందిస్తున్న ప్రభుత్వం... మరోవైపు హార్టికల్చర్‌ను ప్రోత్సహించడం ద్వారా ఆ ప్రాంతాల్లో సంపద పెరిగేందుకు, రైతులు లబ్ది పొందేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. మదనపల్లెలో జరిగే కార్యక్రమంతోపాటు 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వ్యవసాయం రంగంలో అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటయ్యే ఈ అగ్రికల్చర్ స్కూల్‌ను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తోంది.

### సీఎం చంద్రబాబు వరుస కార్యక్రమాలు

ఈనెల 29నుంచి 5 రోజులపాటు సీఎం చంద్రబాబు వరుస కార్యక్రమాలు, పర్యటనల్లో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 29న విజయవాడలో ఉదయం డీవోపీటీ కర్మయోగి మిషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం నెల్లూరు జిల్లా ఉదయగిరిలో జరిగే పల్లె పండుగ కార్యక్రమానికి హాజరవుతారు. 30న విజయవాడలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొని 24 వేలమందికి ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. అక్టోబర్ 1న 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేస్తారు. 2న మదనపల్లెలో హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన తరువాత స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు. 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే వార్షిక స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం విజయవాడలో పాల్గొంటారు. 3న విజయవాడలో పాన్ ఐఐటీ సదస్సుకు సీఎం చంద్రబాబు నాయుడు హాజరవుతారు.

# అమరావతిలో ప్రపంచస్థాయి నేత్ర వైద్య కేంద్రం

### స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పాన్ ఐఐటీ నిపుణులు - అమరావతిలో ఎల్వీ ప్రసాద్ ఐ సంస్థకు సీఎం చంద్రబాబు భూమి పూజ







అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక సంస్థకు అడుగులుపడ్డాయి. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం భూమిపూజ చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులను ప్రారంభించారు. సుధా, వెంకట్ జాస్తి క్యాంపస్ పేరుతో 12 ఎకరాల్లో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌ను నిర్మించనున్నారు. ఏటా సుమారు 3 లక్షలమందికి కంటి వైద్య సేవలు అందించేలా ఆస్పత్రి నిర్మాణం కానుంది. చికిత్సలతోపాటు నేత్ర వైద్య పరిశోధన, శిక్షణ, కమ్యూనిటీ హెల్త్ కార్యక్రమాలపైనా సంస్థ దృష్టి సారించనుంది. ప్రత్యేకంగా ఐ అండ్ బ్రెయిన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. భూమిపూజ అనంతరం బహిరంగ సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి... శరవేగంగా నిర్మితమవుతున్న అమరావతికి ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ రావడం గర్వకారణమన్నారు. ఇప్పటికే 3 కోట్ల కంటి చికిత్సలు అందించిన సంస్థ అమరావతి నుంచి మరింత విస్తృతంగా సేవలందిస్తుందని తెలిపారు. అమరావతి కేంద్రాన్ని ప్రపంచంలోని అత్యుత్తమ నేత్ర వైద్య పరిశోధన సంస్థగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. కంటి చికిత్సలతోపాటు పరిశోధన, శిక్షణ రంగాల్లోనూ ప్రపంచస్థాయి కేంద్రంగా ఎదగాలని కోరారు. పేదలకు కంటి వైద్యం అందించడంలో ఎల్వీ ప్రసాద్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని సీఎం పేర్కొన్నారు. నాలుగు రాష్ట్రాల్లో 319 కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోందన్నారు. డిజిటల్ హెల్త్ ఐ ప్రొఫైల్ ద్వారా ప్రజలకు సకాలంలో చికిత్స అందించేలా సంస్థ పనిచేస్తోందని తెలిపారు. అమరావతిలో ఐ అండ్ బ్రెయిన్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న జీఎన్ రావు, జాస్తి వెంకట్‌లను సీఎం అభినందించారు.




### క్వాంటం కేంద్రంగా అమరావతి

ఇప్పుడు అమరావతి గురించి దేశమంతా మాట్లాడుతోందని... మన ప్రజా రాజధానిని ప్రపంచం కూడా గుర్తిస్తోందని సీఎం అన్నారు. నోపోల్ సిటీ, బ్లూ-గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, కార్బన్ న్యూట్రల్, డీప్‌టెక్ క్యాపిటల్‌గా అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దడంతో పాటు విస్తృతంగా హరిత ప్రాంతాలను అభివృద్ధి చేసి, గ్రీన్ ఎనర్జీని వినియోగించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఐటీ తర్వాత క్వాంటం కంప్యూటింగ్‌పై దృష్టి సారించామని సీఎం తెలిపారు. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం అమరావతిలో ఏర్పాటు అవుతోందన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థల భాగస్వామ్యంతో 133 క్యూబిట్ సామర్థ్యం కలిగిన క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 21 క్వాంటం స్టార్టప్‌లు అమరావతిలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఐదు క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు మూడు క్యూబిట్ కంప్యూటర్లను తయారు చేశాయని పేర్కొన్నారు. అక్టోబరు 3న వివిధ విశ్వవిద్యాలయాల్లో క్వాంటం కంప్యూటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

### రాజధానిలో రూ.50 వేల కోట్ల పనులు

అమరావతిలో ప్రస్తుతం సుమారు రూ.50 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్లు, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక మౌలిక వసతులు రానున్నాయని చెప్పారు. విట్, ఎస్ఆర్ఎం, అమృతానందమయి సంస్థలు ఇప్పటికే వచ్చాయని, త్వరలో బిట్స్ పిలానీ క్యాంపస్, ఎక్స్‌ఎల్ఆర్ఐ వంటి సంస్థలు కూడా రానున్నాయని తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీ, పరిశోధన, ఆరోగ్యం, మానవ అభివృద్ధికి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని సీఎం చెప్పారు. హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌లో భాగంగా బసవతారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రముఖ సంస్థలు వస్తున్నాయని తెలిపారు. ఏఐ, ల్యాబొరేటరీ ఆటోమేషన్, ఎక్స్‌పెరిమెంటల్ బయాలజీ, క్వాంటం బయో వ్యాలీగా అమరావతి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులను సీఎం మరోసారి అభినందించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ, రైతుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అమరావతిలో బ్యాంకింగ్ స్ట్రీట్ ద్వారా ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా రాజధాని రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

### అక్టోబరు 3న పాన్-ఐఐటీ సదస్సు

అక్టోబరు 3న విజయవాడలో పాన్-ఐఐటీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు చంద్రబాబు తెలిపారు. దేశంలోని వివిధ ఐఐటీల్లో చదివి ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన నిపుణులు ఈ సదస్సులో పాల్గొని మేథోమథనం చేయనున్నారని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పాన్-ఐఐటీ పనిచేస్తోందన్నారు. భవిష్యత్తులో ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలకు అమరావతి కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. ప్రపంచ స్థాయి జీవన ప్రమాణాలు, పరిశోధనలకు గమ్య స్థానంగా రాజధాని నిలవాలని ఆకాంక్షించారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కంటి వైద్యం, పరిశోధన, చికిత్స, శిక్షణలో ప్రపంచస్థాయి కేంద్రంగా ఎదగాలని కోరారు. సాంకేతికత, అవకాశాలను యువత అందిపుచ్చుకుని ఆకాశమే హద్దుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి పి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్‌కుమార్, ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు జి.ఎన్ రావు తదితరులు హాజరయ్యారు.



# ఏపీలో నాన్ గ్రీన్‌మెట్ విస్తరణకు ప్రణాళికలు

- **క్లీన్ ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్‌పై చర్చ**
- **నాయుడుపేటలో లిథియం-అయాన్ బ్యాటరీ రీసైక్లింగ్ యూనిట్‌కు శంకుస్థాపనకు ఆహ్వానం**

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో నాన్ గ్రీన్‌మెట్ సంస్థ విస్తరణ ప్రణాళికలపై సంస్థ వ్యవస్థాపకుడు, చైర్‌పర్సన్ నవీన్ అగర్వాల్‌తో చర్చ జరిగినట్టు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. క్లీన్ ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో రాష్ట్రంలో కొత్త అవకాశాలు, పెట్టుబడులపై ఇరువురూ చర్చించారు. నాన్ గ్రీన్‌మెట్ నాయుడుపేటలో ఏర్పాటు చేయనున్న లిథియం-అయాన్ బ్యాటరీ రీసైక్లింగ్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని నవీన్ అగర్వాల్ తనను ఆహ్వానించినట్లు లోకేష్ వెల్లడించారు. ఏపీలో సంస్థ చేపట్టనున్న భవిష్యత్ ప్రణాళికలపై కూడా సమావేశంలో చర్చించినట్టు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులపట్ల పారిశ్రామిక సంస్థల్లో పెరుగుతున్న ఆసక్తి సంతోషాన్ని కలిగిస్తోందని లోకేష్ పేర్కొన్నారు. కొత్త పెట్టుబడులతో ఉద్యోగాల కల్పనతో పాటు ఆధునిక సాంకేతిక సామర్థ్యాలు పెంపొందించాలని, రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మరిన్ని పెట్టుబడులను ఏపీకి ఆహ్వానించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.



# విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- **అవగాహన, గైడెన్స్ కోసం మిషన్ మోడ్‌లో కార్యక్రమం: లోకేష్**
- **935 పాఠశాలల్లో 4.47 లక్షల మందికి యోగా శిక్షణ**
- **టెన్త్, ఇంటర్‌లో 90 శాతం ఫలితాలే లక్ష్యమని దిశానిర్దేశం**
- **విద్యాశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష**



అమరావతి (చైతన్య రథం): విద్యార్థుల్లో మానసిక వత్తిడి నివారించేందుకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మానసిక ఆరోగ్యానికి సంబంధించి అవేర్‌నెస్, ఇనిస్టిట్యూషనల్ సపోర్ట్ సిస్టమ్, గైడెన్స్ కోసం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో ప్రారంభించాలన్నారు. దీనిపై సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు స్పందిస్తూ విద్యార్థుల మెంటల్ హెల్త్ కొరకు కేర్ ఏపీ టూల్‌ని సిద్ధం చేశామని మరియు పైలట్ కూడా పూర్తి అయ్యిందని చెప్పారు. హార్ట్ ఫుల్ యోగా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలివిడతగా 935 ప్రభుత్వ పాఠశాలల్లో 4.47 లక్షలమంది విద్యార్థులకు యోగా శిక్షణ ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. దీనిపై శ్రీనివాసరావు స్పందిస్తూ... దీనిపై ఇప్పటికే హైదరాబాద్‌లోని కన్హా శాంతివనం అనే సంస్థ ద్వారా 2 వేలమంది ఔత్సాహిక ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబోతున్నామని చెప్పారు. వీరిద్వారా ఈ ఏడాది హైబ్రిడ్ పద్ధతిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, వచ్చే ఏడాదినుంచి పూర్తి ఫిజికల్‌గా యోగా శిక్షణాతరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే కుప్పంలోని అగస్త్య సైన్స్ ఫౌండేషన్‌లో ఔత్సాహిక సైన్స్ ఉపాధ్యాయులకు జరగనున్న శిక్షణ గురించి తెలియజేశారు.

ఇప్పటివరకు పాటశాల విద్యలో సంస్కరణలు పూర్తయ్యాయి, ఇక అధికారులంతా ఫలితాలపైనే పూర్తిగా దృష్టిసారించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. టెన్త్, ఇంటర్మీడియట్‌లలో 90శాతం ఫలితాల సాధన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకుల హాజరుశాతం మెరుగుదలకు ఎఫ్‌ఆర్‌ఎస్‌ను అమలు చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మిషన్ మార్చ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేస్తున్న ఉపాధ్యాయులను, అధికారులను మంత్రి లోకేష్ అభినందించారు. పాఠ్యాంశాల బోధనలో వెనుకబడిన సబ్జెక్టు టీచర్లకు మెంటార్ టీచర్లతో కెపాసిటీ బిల్డింగ్ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో వచ్చే ఏడాది చివరికి నూరుశాతం అక్షరాస్యత సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం, నిర్ణీత లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

స్కిల్ డెవలప్‌మెంట్ శాఖపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పిఎం సేతు పథకం ద్వారా పారిశ్రామికవేత్తల సహకారంతో తొలివిడతగా 10పారిశ్రామిక అనుసంధానిత ఐటీఐ క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం స్టీల్, రెన్యువబుల్ ఎనర్జీ, ఆక్వా, ఫార్మా సంస్థలతో సంప్రదించి, 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఎండి గణేష్‌కుమార్ మాట్లాడుతూ... ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 5.43 లక్షలమందికి నైపుణ్య శిక్షణ అందించామని తెలిపారు. గత రెండేళ్లుగా జాబ్ మేళాల ద్వారా 1.72లక్షల మంది ఉద్యోగాలు కల్పించినట్టు చెప్పారు. జాబ్ మేళాల నిర్వహణలో శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ఉన్నత విద్య డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరక్టర్ తమీమ్ అన్సారియా, విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్‌రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్చార్జి చైర్మన్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టులో ఐదుగురు జడ్జిలకు శాశ్వత హోదా

**- కొలీజియం సిఫార్సుకు కేంద్రం ఆమోదం**




అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురికి శాశ్వత హోదా కల్పిస్తూ సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుకు కేంద్రం బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో ఏపీ హైకోర్టులో జస్టిస్ మహేశ్వరరావు కుంచం, జస్టిస్ తోట చంద్ర ధన శేఖర్, జస్టిస్ చల్లా గుణరంజన్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను శాశ్వత న్యాయమూర్తులుగా నియమించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన కొలీజియం సమావేశంలో ఈ సిఫార్సుకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఏపీ హైకోర్టులో అదనపు న్యాయమూర్తు లుగా పనిచేసిన వీరంతా.. ఇకపై శాశ్వత న్యాయమూర్తులుగా విధులు నిర్వహించనున్నారు. 2024, అక్టోబర్ 28వ తేదీన జస్టిస్ మహేశ్వరరావు కుంచం, జస్టిస్ తోట చంద్రధనశేఖర్, జస్టిస్ చల్లా గుణరంజన్.. అలాగే 2025, జనవరి 24న జస్టిస్ అవధా నం హరిహరనాథ శర్మ, జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావులు అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించారు.

# ఏపీలో తుది దశకు 'సర్'

**- 44 లక్షల నోటీసులపై విచారణ పూర్తి**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తుది దశకు చేరుకుందని అడిషనల్ సీఈవో ఢిల్లీరావు తెలిపారు. మొత్తం 44.28 లక్షల నోటీసులు జారీ చేయగా.. 44 లక్షల నోటీసులపై విచారణ పూర్తైందన్నారు. నోటీసుల పంపిణీ 99.35 శాతానికి చేరుకుందని ప్రకటించారు. ప్రస్తుతం విచారణకు 28 వేల నోటీసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అల్లూరి, కర్నూలు, చిత్తూరు, విజయ నగరం, అనకాపల్లి, పశ్చిమగోదావరిలో మెరుగైన ప్రగతి నమోదైందన్నారు. అయితే ఏలూరు, పల్నాడు, తిరుపతి, ప్రకాశం, అనంతపురంలో అధికంగా నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3.71 కోట్ల ఫొటోల్లో బీఎల్‌వోలు 3.67 కోట్ల ఫొటోలను ఆమోదించినట్లు చెప్పారు. మరో 3.73 లక్షలు ఫొటో నాణ్యత పరిశీలన బీఎల్‌వోల వద్ద పెండింగ్‌లో ఉందని.. మొత్తం పెండింగ్ 1.01 శాతంగా ఉందని అడిషనల్ సీఈవో వెల్లడించారు. అలాగే ఈఆర్‌వోల వద్ద 8.81 లక్షల ఫొటోలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫొటో ఆమోదానికి సంబంధించి 3.58 శాతం పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. ఫారం-6 కింద 1.41 లక్షల దరఖాస్తులు, ఫారం-7 కింద 10,742 దరఖాస్తులు, ఫారం-8 కింద 69 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఒక్కరోజులోనే 22,856 క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించామని అన్నారు. అనర్హులు గా గుర్తించిన ప్రతి ఓటరుకు వెంటనే ఈసీఐ-నెట్‌లో ఫారం-7 రూపొందించాలని ఈసీఐ ఆదేశించినట్లు చెప్పారు. 'ఎలెక్టర్ ఫౌండ్ ఇనెలిజిబుల్ ఫర్ ఫైనల్'గా గుర్తించిన వెంటనే ఫారం-7 జనరేట్ చేయాలని ఈసీఐ స్పష్టం చేసిందని పేర్కొన్నారు.



# ఢిల్లీకి లోకేష్

## స్వాగతం పలికిన కూటమి ఎంపీలు

ఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే 'ఫైర్‌సైడ్ చాట్' కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం ఎంపీలతో భేటీ అయి తాజా రాజకీయ పరిణామాల పై చర్చించారు.












## ఫ్రాంక్‌ఫర్ట్‌లో అంగరంగ వైభవంగా

# తెలుగు సంబరం






ఫ్రాంక్‌ఫర్ట్ (జర్మనీ): తెలుగు అసోసియేషన్ ఆఫ్ జర్మనీ (TAG) ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలుగు సంబరం 2026' అంగరంగ వైభవంగా జరిగింది. ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన ఈ వేడుక జర్మనీలోని తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, కళలను చాటిచెప్పింది. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి తెలుగు తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. జర్మనీ నలుమూలల నుంచి తరలివచ్చిన తెలుగు కుటుంబాలు, సాంస్కృతిక ప్రతినిధులు, విద్యార్థులు, ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముఖ్య అతిథి, భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అనారోగ్య కారణంగా వ్యక్తిగతంగా హాజరు కాలేదు. వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడుతూ... "మనం ఎక్కడున్నా మన మూలాలను మరవకూడదు. తండ్రి, జన్మభూమి, మాతృ భాష, మాతృ దేశం, గురువు... ఈ ఐదింటినీ జీవితంలో ఎప్పుడూ విస్మరించరాదు" అన్నారు. జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో నివసిస్తూ ఆధునిక రంగాల్లో రాణిస్తూనే తెలుగు ప్రజలు తమ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు, మాతృభాషను గుండెల్లో దాచుకొని కాపాడుకుంటున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. జర్మనీ నలుమూలల నుంచి తెలుగువారిని ఒక తాటిపైకి తెచ్చి, వారి సాంస్కృతిక అస్తిత్వాన్ని పరిరక్షించేందుకు తెలుగు అసోసియేషన్ ఆఫ్ జర్మనీ చేస్తున్న కృషిని వెంకయ్యనాయుడు ప్రశంసించారు.

"ఇంట్లో పిల్లలతో తప్పనిసరిగా అమ్మ భాషలోనే మాట్లాడాలి. ఎన్ని భాషలు నేర్చుకున్నా, మన ఆలోచనలకు ప్రాణం పోసేది మాతృ భాష మాత్రమే" అని ఆయన ఉద్ఘాటించారు. జర్మనీలో పెరుగుతున్న తెలుగు పిల్లలు భవిష్యత్తులో గ్లోబల్ సిటిజన్లుగా ఎదిగినా, వారి మూలాలు తెలుగు నేలతో, భారతీయ సంస్కృతితో దృఢంగా అనుసంధానమై ఉండాలని ఆకాంక్షించారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారే సంకల్పంతో ముందుకు సాగుతోందని... ఈ మహా యజ్ఞంలో ప్రవాస భారతీయుల పాత్ర అత్యంత కీలకమని వెంకయ్యనాయుడు తెలిపారు. భారతదేశంలోని నవతరం ఈ సంకల్పాన్ని మరింత బలపరుస్తూ దేశాన్ని ప్రపంచ గురువుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

'తెలుగు సంబరం-2026'లో తెలుగు భాషా సాహిత్యం, సంగీతం, నృత్యం, జానపద కళలు, సంప్రదాయ వేషధారణ, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం తెలుగు ప్రజల ఐక్యతను, సాంస్కృతిక చైతన్యాన్ని, భావితరాల పట్ల వారి బాధ్యతను ప్రతిబింబించింది. భారత కాన్సులేట్ జనరల్ సుచిత కిషోర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్దన్, ప్రముఖ సినీ నటులు నిఖిల్ సిదార్థ, నెక్కంటి నిషాంత్, వేగుంట మధుసూదన్‌రావు తదితరులు ప్రసంగించారు.

వివిధ రంగాల్లో సేవలు అందించిన కృష్ణ జవ్వాజి, రామ్ బొల్లా, మోహన్ జొన్నలగడ్డలకి విశిష్ట పురస్కారాలు అంద జేశారు. కార్యక్రమంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ జర్మనీ కార్యవర్గ సభ్యులు నరేష్ కోనేరు, సుమంత్ కోర్రపాటి, శ్రీకాంత్ కుడితిపూడి, శివ బత్తల, వంశీ దాసరి, వెంకట్ ఖంద్ర, దినేష్ కోవి, ఫర్హత్ మీర్జా, వంశీ ఉండవల్లి తదితరులు పాల్గొన్నారు. అరవింద్ చౌదరి, లీల ధారపనేని, రవితేజ ఖాజా, మనోజ్ గుట్లపల్లి, మహేంద్ర కొండ్రెడ్డి, TAG స్టూడెంట్స్ వింగ్ ఈ కార్యక్రమం విజయం కావడంలో కీలక పాత్ర పోషించారు.









# మహా మట్టి గణపతిని దర్శించుకున్న మంత్రి లోకేష్

## - విజయవాడ భవానీపురంలో 'డూండి' గణపతి నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ (చైతన్య రథం): విజయవాడ భవానీపురంలో డూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణహితంగా రూపొందించిన 72 అడుగుల శ్రీ పంచముఖ వరసిద్ధి మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మహా గణపతి విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అనంతరం కమిటీ సభ్యులతో మంత్రి ఫోటోలు దిగారు. కార్యక్రమంలో డూండి గణేష సేవా సమితి వ్యవస్థాపకులు డూండి రాకేష్, ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బుద్దా వెంకన్న, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, డూండి గణేష సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.









# వర్షాలు... వరదలపై నిఘా!

- **తుపాను ముప్పుపై కలెక్టర్లూ అప్రమత్తం**
- **సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు**
- **ఆకస్మిక వరద ముప్పున్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని దిశానిర్దేశం**



అమరావతి (చైతన్య రథం): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగాలు పూర్తి అప్రమత్తతతో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలకు అవకాశమున్న ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. నదుల్లో ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రిజర్వాయర్లలో నీటి నిల్వల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కదలిక, దాని ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులపై సీఎస్, డీజీపీతోపాటు వివిధ శాఖల అధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. తుపాను శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం-కవిటి మధ్య తీరం దాటే అవకాశమున్న నేపథ్యంలో.. తీరందాటే సమయంలో గంటకు 85 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అధికార్లు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పోలవరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించారు. ఈ నెల 24, 25 తేదీల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సీఎంకు తెలిపారు.

రాష్ట్రంలోని 261 మండలాలకు సంబంధించి 129 మండలాల్లో భారీ వర్షాలు, 121 మండలాల్లో సాధారణ వర్షాలు, 9 మండలాల్లో అతి భారీ వర్షాలు, 2 మండలాల్లో తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఉత్తర కోస్తా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకల్లో ఆకస్మిక ప్రవాహాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## బందరులో గోవా షిప్ యార్డు కంపెనీ

**- ఏర్పాటుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం**

**- సీఎంకు మంత్రి కొల్లు రవీంద్ర ధన్యవాదాలు**



అమరావతి(చైతన్యరథం): మచిలీపట్నంలో గోవా షిప్ యార్డు కంపెనీ ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలపడంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. గోవా వెలుపల మెగా డిఫెన్స్ ప్రాజెక్టు ఏర్పాటు కావడం హర్షణీయం. కేంద్ర కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ గోవా షిప్‌యార్డ్ కంపెనీ సుమారు రూ.8 వేల కోట్ల భారీ పెట్టుబడితో బందర్ పోర్టు కేంద్రంగా యుద్ధనౌకల తయారీ, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 3,000 మందికి ప్రత్యక్షంగా, 5,000 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మచిలీపట్నం పోర్ట్ పరిధిలో దాదాపు 400 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించబోతున్నాం. ఇండి యన్ నేవీ, కోస్ట్‌గార్డ్‌కు అవసరమైన అత్యాధునిక యుద్ధనౌకలను గోవా షిప్ యార్డు కంపెనీ తయారు చేస్తుందని తెలిపారు.

## 27న రాజమండ్రిలో పర్యాటక దినోత్సవ వేడుకలు

**- పుష్కరాలు, ఇన్-బౌండ్ టూరిజానికి కార్యాచరణ**

**- ప్రత్యేక ప్రచారాలు, రోడ్ షోలు నిర్వహించాలి**

**- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఈ నెల 27న పర్యాటక, సాంస్కృతిక కేంద్రమైన రాజమహేంద్రవరంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబర్‌లో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్.రావత్, టూరిజం ఎండీ పట్టాన్ శెట్టి రవి సుభాష్‌తో మంత్రి దుర్గేష్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి, భవిష్యత్ ప్రణా ళికలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక శాఖ తరపున చేపట్టా ల్సిన ఏర్పాట్లు, టెంట్ సిటీలు, హోమ్ స్టేలు తదితర భక్తులకు మెరుగైన వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రానికి ఇన్-బౌండ్ టూరిస్టుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు సరికొత్త ప్యాకేజీలు, ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను రూపొందిం చాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల సౌందర్యాన్ని తెలిసేలా దేశంలోని ప్రధాన నగరాలతో పాటు విదేశాల్లోనూ రోడ్ షోలు నిర్వహించాలన్నారు. ఏడాదంతా నిరంతరం పర్యాటక శోభ ఉట్టిపడేలా వివిధ ప్రాంతా ల్లో ఉత్సవాలు జరపాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులు, వాటితో జరుగుతున్న పనుల ప్రగతిని మంత్రి దుర్గేష్ సమీక్షించారు. త్వరలోనే మరిన్ని పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) కేంద్రానికి సమర్పించి అదనపు నిధులు రాబట్టేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్‌పై సీఎం సానుకూలం

- **సీఆర్‌డీఏ, మున్సిపల్ అధికారులతో మాట్లాడుతా**
- **పురపాలక మంత్రి పొంగూరు నారాయణ**



విజయవాడ(చైతన్యరథం): అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్‌కు త్వరితగతిన పరిష్కారం చూపే దిశలో ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై సీఆర్‌డీఏ కమిషనర్‌తో పాటు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శితో వెంటనే మాట్లాడి హౌసింగ్ స్కీమ్‌పై తగిన కార్యాచరణ చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి మార్గ నిర్దేశకత్వంలో ఆయన ఆలోచనల మేరకు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళతామని వివరించారు. బుధవారం విజయవాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు మంత్రిని కలిశారు. సొసైటీ సభ్యుల గృహ నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ అంశాలను వివరించారు. స్పందించిన మంత్రి ఈ అంశాన్ని సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి ముందుకు తీసుకెళ్లతామని స్పష్టం చేశారు. సీఆర్‌డీఏ కమిషనర్‌తో మాట్లాడటంతో పాటు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శితో కూడా చర్చిస్తానని తెలిపారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, తమది జర్నలిస్టు స్నేహపూర్వక ప్రభుత్వమని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పాతిబండ్ల నాగ శ్రీనివాస్, వ్యవస్థాపక కార్యదర్శి చావా రవి, ది పయనీర్ చీఫ్ ఆఫ్ బ్యూరో డాక్టర్ రవికుమార్ బొప్పన, ది హిందూ డిప్యూటీ ఎడిటర్ తిరువాయిపాటి శ్రీనాథ్, హన్స్ ఇండియా రెసిడెంట్ ఎడిటర్ శ్యామ్ సుందర్, ఆంధ్రప్రభ చీఫ్ ఆఫ్ బ్యూరో నేరెళ్ల కుంట గోపి, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రెసిడెంట్ ఎడిటర్ మల్లేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు కృష్ణారావు, రామకృష్ణ (ఢిల్లీ) పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో విద్యుత్ శాఖ అప్రమత్తం

- **సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలి**
- **గత అనుభవాలతో ముందస్తు చర్యలు చేపట్టాలి**
- **విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు**
- **మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో వర్షాల పరిస్థితి, విద్యుత్ సరఫరా, క్షేత్రస్థాయిలో చేపట్టిన ముందస్తు చర్యలపై బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఈపీడీసీఎల్ అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిని పలు ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచిం చారు. ముఖ్యంగా లోతట్టు, తీర ప్రాంతాలతో పాటు గతంలో విద్యుత్ అంతరాయాలు ఎక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన సిబ్బంది, వాహనాలు, పరికరాలు, అదనపు విద్యుత్ స్తంభాలు, ఇతర సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ లైన్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రజలకు ప్రమా దం జరగకుండా భద్రతా చర్యలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వర్షాలు కొనసాగుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని తెలిపారు. టెలి కాన్ఫ రెన్స్‌లో ఆయా జిల్లాల ఎస్ఈలు, ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- ఎంపీ చింతకాయల విజయ్
- నర్సీపట్నం టీడీపీ శ్రేణులతో సమావేశం



నర్సీపట్నం(చైతన్యరథం): మున్సిపల్ పరిధిలోని టీడీపీ ముఖ్య నాయకులతో ఎంపీ చింతకాయల విజయ్ సమావేశమయ్యారు. రానున్న మున్సిపల్ ఎన్నికల కార్యాచరణపై నాయకులు, కార్యకర్త లకు దిశానిర్దేశం చేశారు.

పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఐక్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో టీడీపీ విజయ మే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగుదామని తెలిపారు.

# టెక్కలిలో రైలు ఢీకొని నలుగురి మృతి

## - మంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సానుభూతి
- క్షతగాత్రుడికి మెరుగైన వైద్యానికి ఆదేశం





టెక్కలి(చైతన్యరథం): టెక్కలి మండలం రావివలస సమీపం లోని బర్మా కాలనీ వద్ద జరిగిన రైలు ప్రమాద ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నౌపడ నుంచి గుణుపూర్ వైపు వెళుతున్న రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళుతున్న నలుగురు ఇంటర్ విద్యార్థులు మృతిచెందగా, మరో విద్యార్థి గాయపడిన ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో టెక్కలి మండలం దమర గ్రామానికి చెందిన గంగువాడ విశాఖ రావు (17), జన్ని దిలీప్ కుమార్ (17), చిన్న భీంపురం గ్రామానికి చెందిన జన్ని శరత్ కుమార్ (17), మెలియాపుట్టి మండలం మెలియాపుట్టికి చెందిన సవర శివ (17) మృతిచెందారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రమాదంలో గాయపడిన గంగువాడ సల్మాన్ రాజు (18)కు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించా రు. అవసరమైన వైద్య సహాయాన్ని తక్షణమే అందుబాటులో ఉంచాలని సూచించారు. ఘటనపై రెవెన్యూ, పోలీసు అధికారు లు, స్థానిక యంత్రాంగంతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మృతుల వివరాలను వారి కుటుంబసభ్యులకు తెలియజేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రైల్వే ట్రాక్‌ల సమీపం లో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

# 30న మస్క్యులర్ డిస్ట్రోఫీ బాధితులకు వీల్‌చైర్స్

### - మంత్రి కందుల దుర్గేష్‌ను ఆహ్వానించిన అమరావతి రేర్ డిసీజెస్ ఫౌండర్



అమరావతి (చైతన్యరథం): అమరావతి రేర్ డిసీజెస్ ఆర్గనైజేష న్ ఫౌండర్ శోభారాణి సుంకర వెలగపూడి సచివాలయంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 30న మంగళగిరిలోని గోపు గ్రాండ్ వేదికగా జరగనున్న 'సాహస్-2026' (వీల్స్ ఆఫ్ కరేజ్) కార్యక్రమానికి రావాల్సిందిగా మంత్రి దుర్గేష్‌కి ఆహ్వాన పత్రిక అందజేశారు. మస్క్యులర్ డిస్ట్రోఫీ (కండరాల క్షీణత) వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల కోసం ఈ కార్యక్రమంలో 130 ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌లను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వయంగా దివ్యాంగురాలైనా తోటి మస్క్యులర్ డిస్ట్రోఫీ బాధితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు శోభారాణి సుంకర చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. చిన్నతనంలోనే ఈ వ్యాధి లక్ష ణాలను గుర్తిస్తే తగిన నివారణ చర్యలు తీసుకోవడానికి అవకా శం ఉంటుందని పేర్కొన్నారు. అమరావతి రేర్ డిసీజెస్ ఆర్గనై జేషన్ ద్వారా శోభారాణి చేస్తున్న సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, తాను స్వయంగా పరిశీలించామని తెలిపారు. ఈ బృహత్ ప్రయత్నాలు పూర్తి సత్ఫలితాలనివ్వాలని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## జంగల్ తోటలో 108 సిబ్బంది మానవత్వం

### వర్షంలో తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు



అమరావతి(చైతన్యరథం): వై.రామవరం మండలం జంగల్ తోట గ్రామంలో కుండపోత వర్షం కురుస్తున్న సమయంలో 108 కి సమాచారం రాగానే, అడ్డతీగల 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ ఏ.అశోక్, పైలట్ కె.ప్రసాద్ హుటాహుటిన బయలు దేరారు. దారిలో పెద్ద చెట్టు పడిపోవడంతో వాహనం వెళ్లే పరిస్థితి లేకపోయినా 108 సిబ్బంది ఎంతో కష్టపడి ఆ చెట్టును నరికి జంగల్ తోట గ్రామం చేరుకున్నారు. అక్కడ గర్భిణీ నైనీ సంజనకు పురిటి నొప్పులు ఎక్కువగా రావడంతో సురక్షితంగా డెలివరీ చేయగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఇలాంటి కష్ట సమయంలో 108 సిబ్బంది మాకు అండగా నిలిచి తల్లీబిడ్డ ఇద్దరి ప్రాణాలను కాపాడారని కుటుంబసభ్యులు, గ్రామస్తులు అభినం దించారు. మెరుగైన వైద్యం కోసం తల్లీబిడ్డలను అక్కడి నుంచి వై.రామవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# వాయుగుండం ప్రభావంతో అప్రమత్తం

## ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో భారీ వర్షాలు - విపత్తు నిర్వహణ సంస్థ కీలక సూచనలు



అమరావతి(చైతన్యరథం): వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడింది. గంటకు 7 కి.మీ వేగంతో అది కదులుతోంది. బుధవారం అర్ధరాత్రికి విశాఖపట్నం–గోపాల్‌పూర్ మధ్య తీరాలను దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ప్రస్తుతా నికి గోపాల్‌పూర్‌కు 150 కి.మీ, కళింగపట్నానికి 50 కి.మీ, ఒడిశాలోని పూరీకి 240 కి.మీ, విశాఖపట్నానికి 120 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర, కోస్తాం ధ్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరం వెంబడి 55-65 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. బుధవారం నుంచి వరుసగా మూడురోజు లు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దాంతో విపత్తు నిర్వహణ శాఖ ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచనలు జారీ చేసింది.

ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్ల , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదు, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. కోస్తాంధ్రలో వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధ, గురువారాల్లో శ్రీకాకుళం, విజయ నగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, రాయలసీమ జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ఆర్టీసీ, రవాణా సిబ్బందికి సూచనలు**

వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆర్టీసీ, రవాణా సిబ్బంది అత్యవసర పరిస్థితు ల్లో తక్షణ చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు రవాణా భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. లోతట్టు ప్రాంతాలు, ఘాట్ రోడ్లలో ప్రమాదాలు జరగకుండా అదనపు సిబ్బందితో ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. ఉత్తరాంధ్రలో వాయుగుండం ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యం లో ఆర్టీసీ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. అమరావతి నుంచి వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశి చారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# మొదటి దశలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం

- బాండ్ల సేకరణకు 20 ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- బాధితులు వాటి జిరాక్స్ కాపీలు అప్పగించాలి
- 22ఏ నిషేధిత భూ జాబితాను తొలగించే ఏర్పాట్లు
- మంత్రుల సబ్ కమిటీ సభ్యుడు నాదెండ్ల మనోహర్



అమరావతి (చైతన్యరథం): అగ్రిగోల్డ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం చేసేలా మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామని మంత్రుల సబ్ కమిటీ సభ్యుడు, మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈసారి అన్ని శాఖలను సమన్వయంతో స్టేట్ లెవెల్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు వీలైన దారులను వెతుకుతున్నామని చెప్పారు. బుధవారం సచివాలయంలో అగ్రి గోల్డ్‌పై మంత్రుల సబ్ కమిటీతో స్టేట్ లెవెల్ కమిటీ మీటింగ్ జరిగింది. సీఐడీతో పాటు పోలీసు, మున్సిపల్, అటవీ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అగ్రిగోల్డ్ పరిస్థితి, ప్రస్తుతం ఉన్న పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మనోహర్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్‌లో పెట్టుబడి పెట్టి బాండ్స్ ఉన్న వారు వారి ఒరిజినల్‌ను చూపించి జిరాక్స్‌ను ప్రత్యేక బృందాలకు ఇవ్వాలని సూచించారు. వాటిని ప్రత్యేక బృందాలు అటెస్ట్ చేస్తాయని వివరించారు. మొత్తం 20 ప్రత్యేక బృందాలను దీనికోసం నియమించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 7, తెలంగాణలో 3 బృందాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో మరో 10 బృందాలు ఈ బాండ్ల సేకరణకు రెండు, మూడురోజుల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని వివరించారు. అగ్రిగోల్డ్ బాధితులు బాండ్ల జిరాక్స్‌లు ఇచ్చి ప్రభుత్వానికి సహ కరించాలని కోరారు.

**మొదటి దశలో చర్యలు తీసుకుంటున్నాం**

అగ్రిగోల్డ్ గతంలో సేకరించిన భూముల్లో గతంలో ప్లాంటేషన్ జరిగింది. రకరకాల మొక్కలనూ నాటారు. దీనిపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి ప్లాంటేషన్ మొత్తాన్ని ఆడిట్ చేయనున్నారు. అక్కడున్న వృక్ష సంపద అసలు విలువను లెక్క కడతారు. దీంతోపాటు అగ్రిగోల్డ్ మున్సిపల్ ఏరియాల్లో వేసిన లే అవుట్ల పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షించేందుకు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అగ్రిగోల్డ్ ప్లాట్లను కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న బోనోఫైడ్ (ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్లు పూర్తయిన వారు) లబ్ధిదారులకు మొదటి దశలో పూర్తిగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ భూము లు 22ఏలో ఉన్నాయి. వాటిని నిషేధిత భూములు నుంచి తొల గించి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా చూసేలా జిల్లా కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నాం. మొత్తం 42,531 మంది పాట్ల లబ్ధిదారుల్లో 35,544 మంది బోనోఫైడ్ లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించాం. 6,989 మంది డబ్బు లు పూర్తిస్థాయిలో చెల్లించారు గాని రిజిస్ట్రేషన్లు జరగలేదు. వారికి రెండో విడతలో న్యాయం జరిగేలా చూస్తాం. అగ్రిగోల్డ్ విషయంలో నష్టపోయిన ప్రతి లబ్ధిదారుడికి కచ్చితంగా న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని వివరించారు. ఈ సమావేశంలో సబ్‌కమిటీలో సభ్యులైన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోం మంత్రి వంగలపూడి అనిత, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# వైసీపీ నేతలు వేధిస్తూ గ్రామం నుంచి వెలివేశారు

- రౌడీషీట్ ఓపెన్ చేయించి జైలుకు పంపారు
- గత ప్రభుత్వంలో రీసర్వే నిర్వాకం
- రికార్డుల్లో 5 సెంట్ల భూమి గల్లంతు
- ఉద్యోగాల పేరుతో డబ్బు తీసుకుని మోసం
- కోర్టు తీర్పును బేఖాతరు చేస్తూ భూ కబ్జా యత్నం
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ వర్ల రామయ్య, అశోక్‌బాబు
- ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు





మంగళగిరి(చైతన్యరథం): సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండలం కుసుమవారిపల్లి గ్రామానికి చెందిన ఇ.రంగప్ప బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో వైసీపీ నేతల వేధింపులపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ వర్ల రామయ్య, ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు అర్జీలు స్వీకరించారు. బాధితుడు సమస్యను వివరిస్తూ తాను మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీ అభిమానిగా ఉన్నానని, 2024 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున ఓటు వేసేందుకు వెళ్లగా స్థానిక వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన ఇంద్రప్ప, బి.మంజునాథ్, డి.గంగులప్ప, వి.చంద్ర, డి.రామాంజనేయులు, కె.లక్ష్మీపతిరెడ్డి, కె.గోవర్ధన్‌రెడ్డి, వెంకటలక్ష్మి తదితరులు తనపై తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. అంతేకాకుండా తన ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టారు. అక్కడితో ఆగకుండా ప్రత్యర్థులు స్థానిక పోలీసులపై ఒత్తిడి తెచ్చి తనపైనే అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేయించి సబ్ జైలుకు పంపించారు. తనకున్న గడ్డివాములను తగలబెట్టి ఇంటి సామగ్రి బయటపడేసి ఇంటిని ధ్వంసం చేయడం తో పాటు గ్రామంలోకి అడుగుపెట్టకుండా వెలివేశారు. న్యాయం కోసం కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, స్థానిక స్టేషన్ల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**రీ సర్వేలో భూమి తగ్గించి చూపారు**

పల్నాడు జిల్లా అమరావతి మండలం మండేపూడి గ్రామానికి చెందిన బండ్లమూడి సురేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పెదకూరపాడు మండలం పాడిబండ్ల గ్రామంలోని తమ భూమి తమకు భూమి ఉంది. సర్వే నంబర్ 9లో 1.32 ఎకరాలు, సర్వే నంబర్ 101లో 2.10 ఎకరాలు వెరసి మొత్తం 3.42 ఎకరాల భూమి ఉండాల్సి ఉండగా గత ప్రభుత్వంలో తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రీ సర్వే నిర్వహించారు. ఆ రీసర్వే రికార్డు ల్లో 3.37 ఎకరాలుగా మాత్రమే నమోదు చేశారు. తగ్గిన 5 సెంట్ల భూమి విషయంపై పలుమార్లు అధికారులను కలిసిన ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**సచివాలయంలో ఉద్యోగాల పేరిట మోసం**

నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామానికి చెందిన చందం గాలెయ్య, మిద్దె రవికుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..ప్రకాశం జిల్లాకు చెందిన అశోక్ అనే వ్యక్తి.. ప్రభు త్వంలోని ప్రముఖుల పేర్లు, దేవాదాయ శాఖ కమిషనర్ తెలుసం టూ నమ్మబలికాడు. సచివాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి మొత్తం ఆరుగురి వద్ద నుంచి రూ.3,90,000 వసూలు చేశాడు. ఉద్యోగాలు రాకపోతే డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని మాటిచ్చి ఫేక్ సర్టిఫికెట్లు చూపించి నమ్మించాడు. దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోగా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఫోన్ ఎత్తడం కూడా మానేశాడు. దీనిపై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**అక్రమంగా భూమిని మరొకరు ఆన్‌లైన్ చేసుకున్నారు**

బాపట్ల జిల్లా కారంచేడు మండలం యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన టి.వెంకటరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 146–1లో ఎకరం 98 సెంట్ల భూమి ఉంది. అయితే ఈ భూమిని వెంకట రమణారెడ్డి అనే వ్యక్తి అక్రమంగా తన పేరు మీద ఆన్‌లైన్ చేయించుకున్నారు. ఈ భూమిపై తమకు అనుకూలంగా న్యాయస్థానం ఆదేశాలు ఉన్నప్పటికీ రికార్డులను తారుమారు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వేరొకరి పేరిట నమోదైన ఆన్‌లైన్ రికార్డును తక్షణమే రద్దు చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆ భూమిని తమ కుటుంబా నికి స్వాధీనం చేసి తమ పేరిట ఆన్‌లైన్ హక్కులు కల్పించాలని కోరాడు.

**రోడ్డు విస్తరణలో స్థలం తీసుకుని పరిహారం ఇవ్వలేదు**

తిరుపతి జిల్లా మంగళం గ్రామానికి చెందిన కోమల తిరుప త్తూరు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 60x40 కొలతలతో కూడిన నివాస స్థలం ఉండేది. అయితే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలుత తమ స్థలంలో సగం భాగాన్ని తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఆ తర్వాత స్థలం మొత్తాన్ని రోడ్డు విస్తరణలోనే కోల్పోయారని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అధికారులు చెబుతూ అక్కడ ఇల్లు కట్టుకునేందుకు అనుమతించ కుండా నిరాకరిస్తున్నారు. గత 8 సంవత్సరాలుగా పరిహారం కోసం తిరుపతి కలెక్టరేట్, తుడా కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ప్రస్తుతం తాను క్యాన్సర్, కిడ్నీ సంబంధిత తీవ్ర వ్యాధులతో బాధప డుతున్నాను. హైదరాబాద్‌లో ఉండే తాము ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స నిమిత్తం బెంగళూరులో ఉంటూ తీవ్ర అనారోగ్యంతో ప్రయాణాలు కూడా చేయలేని స్థితిలో ఉన్నాను. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**బాకీ కింద భూమి కబ్జా యత్నం**

బాపట్ల జిల్లా అమృతలూరు గ్రామానికి చెందిన రామకృష్ణ ప్రసాద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన అన్న శరణు రత్నచంద్ 1963లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం పెదకొండూరు గ్రామంలో 26.50 ఎకరాల మెట్ట భూమిని కొనుగోలు చేశారు. రత్నచంద్ అనారోగ్యంతో ఉన్న సమయంలో 1992లో వీలునామా ద్వారా రామకృష్ణప్రసాద్ రెండో కుమారుడు శరణు వినయ్‌కుమార్‌కు ఈ భూమి హక్కుల ను బదిలీ చేశారు. 1994 జూన్ 25న నాటి కలిగిరి ఎంఆర్‌ఓ రికార్డుల్లో మార్పిడి పూర్తి చేసి భూమి శిస్తు కూడా స్వీకరించారు. కాలక్రమంలో ఆ భూమిని కుటుంబసభ్యుల వద్ద మేనల్లుడైన మన్నవ శ్రీనివాసరావు కౌలుకు తీసుకున్నారు. ఆయన మరణానం తరం ఆయన కుమారుడు మన్నవ రవిచంద్ర సాగు చేసుకుంటూ వచ్చారు. అయితే రికార్డులను ఆన్‌లైన్ చేయాలని రెవెన్యూ అధికారులను పలుమార్లు సంప్రదించినా కార్యాలయాల చుట్టూ తిప్పించుకున్నారే తప్ప పని కాలేదు. ఇటీవల సర్వే పూర్తయి నివేదిక తహశీల్దార్‌కు అందినా వీఆర్వో నివేదిక రాలేదంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారు. తీరా ఆరా తీస్తే మన్నవ రవిచంద్ర తన పలుకుబడి ఉపయోగిస్తూ రత్నచంద్ తమకు అప్పు పడ్డారని, ఆ బాకీ కింద ఈ 26.50 ఎకరాల భూమిని తమకే అప్పగించారంటూ ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడైంది. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.





# దిగ్విజయంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- చివరిరోజు వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం
- భక్తజన సందోహంతో పులకించిన శ్రీవారి పుష్కరిణి
- గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల
- బ్రహ్మోత్సవాల్లో రూ.29 కోట్ల హుండీ ఆదాయం



తిరుమల(చైతన్యరథం): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు చివరిరోజైన బుధవారం పుష్కరిణిలో చక్రధారుడి చక్రస్నానంతో ముగిశాయి. వేలాదిగా భక్తులు తరలిరావడంతో భక్తజన సందో హంతో శ్రీవారి పుష్కరిణి పులకించింది. సుదర్శన చక్ర స్పర్శతో పుష్కరిణి జలాలు పావనమయ్యాయి. సమష్టి కృషితో తిరుమల వేంకటేశ్వరుడి సాలకట్ల బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా ముగిశా యని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేసిన అర్చకులు, అధికారులు, ఉద్యోగు లు, పోలీసు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రహ్మోత్సవాల మొదటి 8 రోజుల్లో 5.76 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. అలాగే హుండీ ద్వారా శ్రీవారికి రూ.29 కోట్ల ఆదాయం లభించిందన్నారు. 21.80 లక్షల మందికి అన్నప్రసాద వితరణ చేశామని వివరించారు. 2.04 లక్షల మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించా రని.. 33 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించామని వెల్లడిం చారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి టీటీడీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. మొట్ట మొదటిసారిగా 20 రాష్ట్రా లు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం నుంచి 295 కళాబృందాలకు బ్రహ్మోత్సవ ప్రదర్శనకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. వాహన సేవల ముందు 7,871 మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు చేశారని.. గరుడసేవ రోజు 14 రాష్ట్రాల నుంచి 32 కళాబృందాలు.. 916 మంది కళాకారులు ప్రదర్శనలు చేశారని తెలిపారు. తొలిసారిగా బ్రహ్మోత్సవాల్లో విదేశీ కళా బృందాలు ప్రదర్శనలు ఇచ్చాయన్నారు. జర్మనీ, సింగపూర్ కళాబృందాల ప్రదర్శనలకు విశేష స్పందన లభించిందని వెల్లడించారు.





# స్థానిక ఎన్నికల్లో 100 శాతం గెలుపే లక్ష్యం

- ఎన్డీఏ సమన్వయ కమిటీ సమావేశం
- క్షేత్రస్థాయి కార్యాచరణపై కీలక చర్చ



అమరావతి(చైతన్యరథం): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 100 శాతం గెలుపే లక్ష్యంగా సమష్టి కార్యా చరణతో ముందుకుసాగాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎన్డీఏ సమన్వయ సమావేశంలో ఎన్నికల సన్నద్ధత, క్షేత్రస్థాయి పరిస్థితులు, కూటమి పార్టీల మధ్య సమన్వయం, అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చిం చారు. గ్రామ, మండల స్థాయి నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణకు పదును పెట్టాలని నిర్ణయించినట్లు పల్లా వెల్లడించారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. టీడీపీ-జనసేన-బీజేపీ భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేసుకుని క్షేత్రస్థాయిలో ఐక్యం గా పనిచేయాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి సమన్వయ లోపాలకు తావులేకుండా నాయకులు, కార్యకర్తల మధ్య నిరంతర సమన్వయం కొనసాగిస్తూ కూటమి అభ్యర్థుల విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తమ్మిరెడ్డి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంత పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే గొండు శంకర్

**● భారీ వర్షాల నేపథ్యంలో నాగావళి నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



శ్రీకాకుళం (చైతన్యరథం): వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో శ్రీకాకుళం ప్రాంత తీరం వైపు దూసుకొస్తున్న 'అర్నాబ్' పెను తుఫాన్ ముప్పును ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తమైందని స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగావళి నదికి సుమారు 90 వేల నుంచి లక్ష క్యూసెక్కుల భారీ వరద నీరు పోటెత్తే అవకాశం ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నాగావళి నదీ పరివాహక ప్రాంత ప్రజల ప్రాణ, ఆస్తులను రక్షించేందుకు కలెక్టర్ స్వప్నిల్ పుండ్కర్ దినకర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ముందస్తు రక్షణ చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు. ముఖ్యంగా నాగావళి నది సముద్రంలో కలిసే పీజీ పేట ప్రాంతంలో ప్రవాహ దిశ మారిపోయి గ్రామం వైపు కోతకు గురవుతున్న ప్రమాదకర పరిస్థితిని ఎమ్మెల్యే స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గతంలో కలెక్టర్ డీఎంఎఫ్ (ఐవీఖీ) నిధుల ద్వారా రెండు కోట్లు వెచ్చించి కొన్ని రక్షణ పనులు చేపట్టినప్పటికీ సముద్ర ముఖద్వారం వద్ద ఇసుక మేట వేయడంతో నదీ ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ విపత్తును తక్షణమే అధిగమించేందుకు 200 పొక్లెయిన్ల సహాయంతో ఇసుకను తొలగించి, నీరు సాఫీగా సముద్రంలో కలిసేలా పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. రాత్రికి ప్రవాహ ఉధృతిని బట్టి, అవసరమైతే రేపు మరింత యంత్ర సామాగ్రిని రంగంలోకి దించుతామని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతానికి శాశ్వత రక్షణ కల్పించే దిశగా సముద్ర ముఖద్వారం వద్ద డ్రెడ్జింగ్ పనులు చేపట్టడంతో పాటు, గ్రోయిన్స్ నిర్మించకపోతే పెను ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రాత్రి కళింగపట్నం వద్ద తుఫాను తీరం దాటే అవకాశం ఉన్నందున నాగావళి పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా, సురక్షితంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు నిష్ణాతులైన గజ ఈతగాళ్లను సైతం అక్కడే సిద్ధంగా ఉంచామని ఎమ్మెల్యే శంకర్ ప్రజలకు ధైర్యాన్ని, భరోసాని కల్పించారు.

## భారీ వర్షాల వేళ గోపాలపట్నం కొండవాలు ప్రాంతాల్లో ప్రభుత్వ విప్ గణబాబు క్షేత్రస్థాయి పరిశీలన



విశాఖపట్నం (చైతన్యరథం): తీవ్ర వాయుగుండం ప్రభావంతో నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గోపాలపట్నం లక్ష్మీనగర్ కొండవాలు ప్రాంతాల్లో ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) క్షేత్రస్థాయిలో పర్యటించారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న కొండచరియలను పరిశీలించిన ఆయన, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొండవాలు ప్రాంత ప్రజల రక్షణ దృష్ట్యా ఇప్పటికే మెజారిటీ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్ (రక్షణ గోడలు) నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. మిగిలి ఉన్న పెండింగ్ రక్షణ గోడల పనులను కూడా యుద్ధప్రాతిపదికన త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, ప్రమాదకర అంచున ఉన్న ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు. వర్ష తీవ్రత తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పల్లా తెలిపారు.

## టీడీపీ జెండా మోసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**●ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలకు ప్రజలే సమాధానం చెబుతారు**

**: ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్వతీపురంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మూడు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, బూత్ కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. "ప్రత్యర్థులు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మన కార్యకర్తలు వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు. ప్రజలకు వాస్తవాలు తెలుసు. మాటలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరు. మనం చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమమే మనకు నిజమైన బలం" అని ఎమ్మెల్యే అన్నారు. "ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల మధ్యకు వచ్చి మాట్లాడే రాజకీయాలకు ప్రజలే సమాధానం చెబుతారు. ప్రజల కష్టాల్లో ఎవరు ఉన్నారు? అభివృద్ధి కోసం ఎవరు పోరాడుతున్నారు? ప్రజల సమస్యలను ఎవరు పరిష్కరిస్తున్నారు? అన్నది ప్రతి ఒక్కరికీ తెలుసు. అందుకే ప్రత్యర్థుల విమర్శలకు మనం మాటలతో కాదు... మన పనితో సమాధానం ఇవ్వాలి" అని అన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం తప్పకుండా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "పార్టీ కోసం ఎవరు ఎంత కష్టపడ్డారో నాకు తెలుసు. నిజాయితీగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. మీరు పార్టీ కోసం, నా కోసం ఒక అడుగు ముందుకు వేస్తే... మీ కోసం నేను పది అడుగులు ముందుకు వేస్తాను. కార్యకర్తల గౌరవం, వారి భవిష్యత్తు నా బాధ్యత" అని భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని సూచించారు.

## గిరిజన గురుకుల కళాశాలలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటన

**● కళాశాలను పరిశీలించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల కళాశాల (బాలికలు) భవనంలో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం నాడు కళాశాలను సందర్శించి ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. కళాశాల భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, విద్యార్థినిల భద్రతకు సంబంధించిన అంశాలపై కళాశాల సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఘటన జరిగిన సమయంలో ఆ ప్రదేశంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని కళాశాల సిబ్బంది ఎమ్మెల్యేకి తెలిపారు. వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా కళాశాల భవనాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థినిల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కళాశాల సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు.

## గిరిజనుల అభివృద్ధికి కిడారి సర్వేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

**●కిడారి సర్వేశ్వరరావు ఆశయాల సాధనకు కృషి చేస్తాం: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా క్యాంపు కార్యాలయంలో అరకు మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్, కీర్తిశేషులు కిడారి సర్వేశ్వరరావు 8వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మరియు గాజువాక నియోజకవర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ కిడారి సర్వేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం తన తండ్రి కిడారి సర్వేశ్వరరావు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేశారని, మారుమూల ప్రాంతాలకు విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, వారి అభివృద్ధి కోసం పనిచేయడంలో కిడారి సర్వేశ్వరరావు ప్రత్యేకమైన ముద్ర వేశారని పేర్కొన్నారు. కిడారి సర్వేశ్వరరావు కన్న కలలను, ఆశయాలను సాకారం చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని శ్రావణ్ కుమార్ అన్నారు. ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం కోసం మరింతగా కృషి చేస్తామని తెలిపారు. తండ్రి చూపిన ప్రజాసేవా మార్గంలో ముందుకు సాగుతూ గిరిజనుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదే రోజు మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ మృతి చెందిన సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా కిడారి శ్రావణ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సివేరి సోమ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అదితి



విజయనగరం (చైతన్యరథం): ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్మని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. విజయనగరం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.6,52,767 విలువ గల చెక్కులను బుధవారం ఆమె తన కార్యాలయంలో బాధితులకు అందించారు. ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రి ఖర్చులకు చేయూత ఇవ్వాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే అదితి కృతజ్ఞతలు తెలిపారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## స్థానిక ఎన్నికలకు కూటమి శ్రేణులు సంసిద్ధంగా ఉండాలి : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. బుధవారం నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే నందిగామ మున్సిపల్ ఎన్నికలను టీమ్ వర్క్‌తో ఎదుర్కొనేందుకు ప్రతి వార్డు స్థాయిలో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పరం సహకరించుకుంటూ ఎన్నికల కార్యాచరణను పటిష్టంగా రూపొందించుకోవాలని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్నికలను వ్యక్తిగతంగా కాకుండా కూటమి ఐక్యత, సమన్వయం, టీమ్ వర్క్‌తో సమర్థవంతంగా ఎదుర్కోవాలని సమావేశంలో నిర్ణయించారు.

## మన్నవ మోహనకృష్ణయూత్ ఆధ్వర్యంలో 20 వేల మందికి భారీ అన్నదానం



గుంటూరు (చైతన్యరథం): వినాయక చవితి పురస్కరించుకుని మన్నవ మోహనకృష్ణ యూత్ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 20 వేల మందికి అన్నదానం చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు, గళ్ళా మాధవి, నసీర్ అహ్మద్, భాష్యం ప్రవీణ్, చదలవాడ అరవింద్ బాబు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, ఛైర్మన్‌లు డేగల ప్రభాకర్, రాయపాటి శైలజ, మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర మల్లె ఈశ్వర్, వడ్రాణం హరిబాబు జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు మన్నెం శివ నాగమేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రజల భాగస్వామ్యంతో ఇదే స్థాయిలో, మరింత ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 20 వేల మందికి అన్నదానం చేయడం ద్వారా వినాయక చవితి పర్వదినాన్ని సేవాభావంతో ఘనంగా నిర్వహించామని, భక్తులకు అన్నదానం చేయడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములయ్యామని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

## డీఎస్సీపై దుష్ప్రచారం మాని ముందు ఏపీపీఎస్సీపై సమాధానం చెప్పండి

**●పేర్ని నాని రాజకీయ డ్రామాలను ప్రజలు ఇక నమ్మరు: వీరంకి గురుమూర్తి**



మచిలీపట్నం (చైతన్యరథం): డీఎస్సీపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ నిరుద్యోగ యువతను గందరగోళానికి గురిచేయడం మాజీ మంత్రి పేర్ని నానికి అలవాటుగా మారిందని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మండిపడ్డారు. కష్టపడి చదివి, పరీక్షలు రాసి, ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై అనుమానాలు కలిగించేలా మాట్లాడటం బాధాకరమన్నారు. డీఎస్సీపై నిజంగా ఆధారాలు ఉంటే వాటితో బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ప్రభుత్వం కూడా డీఎస్సీపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని స్పష్టం చేసిందని గుర్తుచేశారు. "పేర్ని నాని.. డీఎస్సీపై ఇంత మాట్లాడుతున్నారు. మరి మీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ వ్యవహారాలపై ఎందుకు మాట్లాడరు? నిబంధనలు, మూల్యాంకనం, కోర్టు పరిణామాలపై ప్రజలకు సమాధానం చెప్పండి" అని గురుమూర్తి ప్రశ్నించారు. లిక్కర్ కేసుపై పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, దర్యాప్తు సంస్థల విచారణ కొనసాగుతున్న సమయంలో రాజకీయ ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. కరవు, రైతుల సమస్యలు, కృష్ణా డెల్టా సాగునీటి నిర్వహణపై విమర్శలు చేస్తున్న పేర్ని నాని, తన హయాంలో ఏం చేశారో కూడా ప్రజలకు వివరించాలని అన్నారు. సర్పంచ్ ఎన్నికలు, రాష్ట్ర అభివృద్ధి వంటి అంశాలపై రాజకీయ ఆరోపణలు చేయడం కంటే ప్రజల ముందుకు వచ్చి తన విధానాన్ని చెప్పాలని గురుమూర్తి అన్నారు.

## యువత ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు

**●విద్య, ఉపాధి, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి... యువత సూచనలతో భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన**



విజయవాడ (చైతన్యరథం): ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ యువత ఆకాంక్షలు, వారి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరింత ప్రాధాన్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన 'యువత భవితకు భరోసా' ముఖాముఖి కార్యక్రమంలో ఎంపీ పాల్గొని విద్యార్థులతో నేరుగా సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్య, ఉపాధి, మౌలిక వసతులు, క్రీడలు తదితర అంశాలకు సంబంధించిన పలు సమస్యలు, సూచనలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.కళాశాల భవన నిర్మాణం, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ఏఐ వంటి కొత్త టెక్నాలజీ ల్యాబొరేటరీల ఏర్పాటు, ఉద్యోగ నియామకాలకు సంబంధించి స్పష్టమైన జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ తదితర అంశాలను విద్యార్థులు ప్రస్తావించారు. అదేవిధంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, నూతన స్టేడియాల నిర్మాణం, రాజకీయాల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని కూడా వారు వెల్లడించారు.విద్యార్థులు లేవనెత్తిన అంశాలపై ఎంపీ కేశినేని చిన్ని స్పందిస్తూ.. యువత భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా సంస్థల్లో ఆధునిక సాంకేతిక సదుపాయాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మకండి**

ఉద్యోగ నియామకాల విషయంలో యువతలో ఎలాంటి అపోహలు, ఆందోళనలు ఉండాల్సిన అవసరం లేదని, అర్హత మరియు నిబంధనల ప్రకారం పారదర్శకమైన నియామక ప్రక్రియకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా అధికారిక వర్గాలు వెల్లడించే సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. క్రీడారంగంలో ప్రతిభ ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత విద్యతో పాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగితే దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. యువతకు రాజకీయాలు, ప్రజాసేవలో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన విద్యావంతులు, ప్రతిభావంతులైన యువత ముందుకు వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువతతో నేరుగా ముఖాముఖి నిర్వహించడం ద్వారా వారి ఆలోచనలు, ఆశయాలు, సమస్యలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు అందించిన సూచనలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అంశాలపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : దాసరి శ్యామ్ చంద్రశేషు

**●వైద్య సేవల విషయంలో కూటమి సేవలు భేష్. జెడ్పిటిసి పొల్నాటి బాబ్జి..**



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోది 25 సంవత్సరాలు ప్రజాజీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన జన్మదినం పురస్కరించుకుని చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ 2026 కార్యక్రమం బుధవారం శ్రీనివాసపురం గ్రామంలో జెడ్పీటీసి సభ్యులు పొల్నాటి బాబ్జీతో కలిసి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా జీవితంలో 25 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిగా కంటిన్యూగా 25 ఏళ్ళు అధికారంలో ఉండటం అత్యంత గొప్ప విషయమని అన్నారు. వారి జన్మదినం అలాగే 25 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం శ్రీనివాసపురంలో ప్రారభించడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్య రంగంలో గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలను ఈ కూటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు తన్నీరు రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రాగాని శ్రీను, సొసైటీ డైరెక్టర్ తాళ్లూరి వెంకటేష్, కార్యదర్శి తడికల దావీడు, దాసరి సత్యనారాయణ, కాగితాల శివయ్య, వైద్య బృందం దిలీప్, చిన్ని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ఆధునీకరిస్తున్నాం... సిబ్బంది కొరతను తీరుస్తాం

**● ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ఆధునిక సాంకేతికతతో మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. 2025 ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం 2026 ఆగస్టు 15 నాటికి ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ పథకం కింద మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ పథకం అమలుకు ఇప్పటివరకు సుమారు రూ.3,400 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ప్రతి బస్సు స్థానంలో ఆధునిక ఎలక్ట్రిక్ బస్సును తీసుకురావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్దేశమని నారాయణరావు తెలిపారు. అందులో భాగంగా ఈ సెప్టెంబర్ నెలాఖరు నాటికి 750 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని, దీంతో బస్సుల కొరతలో సగం వరకు తీరే అవకాశం ఉందని అన్నారు. అదనంగా మరో 300 బస్సుల కోసం టెండర్లు పిలిచామని, వీటితో కలిపి కొత్త బస్సుల సంఖ్య 1,050కు చేరుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ 500 AC CNG బస్సులను కూడా ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపి, టెండర్ల ప్రక్రియ చేపట్టిందన్నారు. వీటితో కలిపి రానున్న కాలంలో మొత్తం 1,550 కొత్త బస్సులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఎలక్ట్రిక్, CNG బస్సులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పర్యావరణహిత ప్రజా రవాణాను ప్రోత్సహించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చని అన్నారు. గతంలో బస్సుల కొరతతో పాటు సిబ్బంది కొరత కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్న మాట వాస్తవమేనని నారాయణరావు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది స్థానంలో కొత్త నియామకాలకు అనుమతి కోరామని, దీనికి కూడా త్వరలో అనుమతి వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కొత్త బస్సులు అందుబాటులోకి రావడంతో బస్సుల కొరత, కొత్త నియామకాలతో సిబ్బంది కొరత కూడా దశలవారీగా తీరుతుందని కొనకళ్ల నారాయణరావు స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన, సురక్షితమైన, పర్యావరణహితమైన ప్రజా రవాణా సేవలు అందించడమే లక్ష్యంగా APSRTCను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# అకాల మరణం పొందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక చేయూత

**●టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు కొండంత అండ... రూ.5 లక్షల బీమా చెక్కులు అందజేసిన చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో టీడీపీ కుటుంబ సభ్యుల ప్రమాద బీమా పరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూజెండ్ల మండలం ములకలూరు గ్రామానికి చెందిన సాంసోను మంద, బొల్లాపల్లి మండలం సరికొండపాలెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు కొండబోయిన అకాల మరణం పట్ల జీవీ ఆంజనేయులు సంతాపం వ్యక్తం చేశారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతి చెందిన ఇద్దరి కుటుంబ సభ్యులకు టీడీపీ పార్టీ ప్రమాద బీమా పథకం కింద మంజూరైన చెరో రూ.5 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ... కేవలం రూ.100 సభ్యత్వంతో టీడీపీ కుటుంబంలో చేరిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా పార్టీ అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జీవీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ శ్రేణులు ఐక్యతతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి

**●మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



ఇబ్రహీంపట్నం (చైతన్యరథం): మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు వారి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. తొలుత అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... పార్టీ శ్రేణులంతా ఐక్యతతో పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత కోపాలు, ద్వేషాలకు రాజకీయాల్లో స్థానం ఇవ్వకుండా ప్రజల కోసం, ప్రాంత అభివృద్ధి కోసం పనిచేయడమే తన రాజకీయ విధానమని తెలిపారు. తన ఎనిమిదేళ్ల రాజకీయ ప్రయాణంలో వ్యక్తిగత ప్రయోజనాలు, ఎవరి మీద కోపం లేదా ద్వేషంతో తాను ఎప్పుడూ పనిచేయలేదని, మైలవరం ప్రాంతం, ప్రజల కోసం చేయగలిగిన ప్రతి పనిని చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న వేదిక అని పేర్కొన్నారు.

**చంద్రబాబు, లోకేష్‌ని స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలి**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ అంతర్గత విభేదాలు, గ్రూపు తగాదాలకు దూరంగా ఉంటూ ప్రభుత్వం--ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని కోరారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడా అడ్డంకులు కల్పించకుండా వాటిని ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.

**పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం అండ**

మైలవరం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.27.20 కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందని ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజల వైద్యం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ఉదాత్తంగా సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని వేగంగా అందించేందుకు తన కార్యాలయంలో ముగ్గురు సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు తమ స్థాయిలో పరిష్కరించగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులు లేదా పోలీస్‌స్టేషన్ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడే పరిష్కరించేలా సహకరించాలని సూచించారు. తమ పరిధిలో లేని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైన మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని, కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుండగా మరికొన్ని సమస్యలకు కొంత సమయం పడుతోందని, అయినప్పటికీ పరిష్కారం అయ్యే వరకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత**

రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పంచాయతీ తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలకు, ప్రజాక్షేత్రంలో బలం ఉన్న వారికి ప్రాధాన్యత కల్పించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని కోరారు. కూటమి భాగస్వామ్య పార్టీలైన జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలను కూడా కలుపుకుని ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన, బీజేపీలతో కలిసి కూటమి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, కూటమి కుటుంబ సభ్యులంతా కలిసి పనిచేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని అన్నారు.

**ప్రతి ఓటు కీలకమే**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో కీలకమని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఒక వార్డులో ఐదు, పది ఓట్ల తేడాతో గెలుపు-ఓటములు నిర్ణయమయ్యే అవకాశం ఉందని, కొన్ని సందర్భాల్లో పంచాయతీలో ఒక్క ఓటు కూడా కీలకంగా మారుతుందని తెలిపారు. అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. తాను ఇప్పటికే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, ఇక తన దృష్టి పార్టీ శ్రేణుల గెలుపుపైనే ఉందని చెప్పారు. గ్రామంలోని వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్, కౌన్సిలర్ వరకు పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరి విజయానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పేద కుటుంబాలకు విద్య, వైద్యం అత్యంత ఖరీదైన అంశాలుగా మారుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులకు చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ వెంకటేష్ యాదవ్ చేయూత



గుంటూరు (చైతన్యరథం): పేదరికంలో ఉంటూ ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకుండా ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థులకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ వెంకటేష్ యాదవ్ చేయూతను అందిస్తున్నారు. బుధవారం గుంటూరులోని పేద విద్యార్థిని చిరంజీవి లింగాల భావన బిటెక్ ఉన్నత చదువులకై అవసరమైన కాలేజీ ఫీజు కోసం ఆర్థిక సహాయం చేశారు. పట్టుదలతో ఎదిగి పది మందికి ఆదర్శంగా నిలవాలని తాళ్ళ వెంకటేష్ ఈ సందర్భంగా విద్యార్థిని భావనకు సూచించారు. అడిగిన వెంటనే సహాయం అందించిన తాళ్ళ వెంకటేష్ యాదవ్‌కు విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్యయుతమైన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

**●ఇప్పటికైనా వైసీపీ విధానాలు మార్చుకోకపోతే మనుగడ కష్టం**

**●విలేఖరుల సమావేశంలో గద్దె అనురాధ**




విజయవాడ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు నిరసన వ్యక్తం చేయడానికి అవకాశం లేకుండా టీడీపీ నాయకులను హౌస్ అరెస్టులు చేయించారని, కాని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అలా చేయకుండా ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు నిరసన వ్యక్తం చేసుకునే అవకాశాన్ని ప్రజాస్వామ్యయుతంగా కల్పిస్తుంటే, వారు దుర్వినియోగం చేస్తున్నారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం జరిగింది. టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపై చేసి సుమారు 16 వేల మందికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. మెగా డీఎస్సీలో ఎటువంటి లోపాలు లేకుండా చేయడమే కాకుండా, ఉపాధ్యాయుల బదిలీల విషయంలో కూడా కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించారని చెప్పారు. గత ప్రభుత్వంలో పాఠశాలలో టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారని, ఇప్పుడు ఉపాధ్యాయులతో అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ మరో డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధం అవుతోందని వెల్లడించారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారు షాప్ కార్యాలయానికి వచ్చి వారి సర్టిఫికెట్లను చూపిస్తుంటే వాటిని చూసే ప్రయత్నం కూడా వైసీపీ నాయకులు చేయడంలేదని తెలిపారు. గురువులను దుర్భాషలాడుతూ రాళ్లు, కోడిగుడ్లు విసరడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అమానుష క్రీడలను ఆడుతున్నారని, ప్రజలు వీటిని సహించరని అన్నారు. శాంతియుతంగా చేయాల్సిన నిరసనను వైసీపీ నాయకులు హింసా కాండగా మార్చారని చెప్పారు. దౌర్జన్యం చేయడం ద్వారానే అధికారంలోకి వస్తామనే భ్రమల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారని, దౌర్జన్యాలు చేస్తేనే జగన్ దృష్టిలో పడతామనే ఆలోచనల్లో ఆ పార్టీ నాయకులు ఉన్నారని ఆమె చెప్పారు. గురువులను సదా గౌరవించుకుని మంచి సమాజాన్ని నిర్మించుకుందామని గద్దె అనురాధ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్, చలసాని రమణ, గద్దె ప్రసాద్, దయాల శ్రీపా, సుగసాని రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించాలి

**●కూటమి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు చెప్పండి... టీడీపీ క్యాడర్‌కు గద్దె రామ్మోహన్ దిశానిర్దేశం**



విజయవాడ (చైతన్యరథం): కార్పొరేషన్ ఎన్నికలలో కూటమి నాయకులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు విడమరచి చెప్పాలని తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ టీడీపీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. బుధవారం తూర్పు శాసనసభ్యుని కార్యాలయంలో ప్రతి నెలలో నిర్వహించే టీడీపీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని చిన్న, పెద్ద నాయకులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... త్వరలో జరగనున్న విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్లో కూటమి అత్యధిక సీట్లు సాధించి విజయం పొందాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ వార్డుల సంఖ్య 86కు పెరిగిందని, ఓటర్ల జాబితాలు కూడ వెలువడ్డాయని తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో గతంలో 21 వార్డులుండగా ప్రస్తుతం వాటి సంఖ్య 29 అయిందని చెప్పారు. మారిన వార్డుల సరిహద్దులను సరి చూసుకొని ప్రజల వద్దకు వెళ్లి, పరిచయం చేసుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్నఅభివృద్ధి, సంక్షేమం గురించి వివరించి చెప్పాలని ఆయన క్యాడర్ కు సూచించారు. గత రెండేళ్లలో కార్పొరేషన్ క్రింద కోట్లాది రూపాయలను ఖర్చు చేసి రోడ్లు, కల్వర్టులు, తాగు నీటి పనులు, కరెంటు పనులు అనేకం చేయించామని గుర్తుచేశారు. స్వయం ఉపాధి కొరకు అనేక మందికి పార్టీ తరపునుంచి సహకారం అందించామని చెప్పారు. అన్నింటినీ ప్రజలకు వివరించి మంచి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఉపాధ్యాయులపై దాడి గర్హనీయం**

ఉపాధ్యాయులపై వైసీపీ దాడి గర్హనీయమని తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. పార్టీ క్యాడర్ సమావేశం అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీలో ఎటువంటి లోపాలు లేకుండా టీచర్లను రిక్రూట్ చేసుకుందని తెలిపారు. ఏ ఒక్క టీచర్ ను అడిగినా ప్రభుత్వం డీఎస్సీని ఎంత పారదర్శకంగా నిర్వహించిందో చెబుతారన్నారు. వాస్తవానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అత్యధికమంది టీచర్లను డీఎస్సీల ద్వారా ప్రభుత్వంలోకి తీసుకున్నారని, వారి బదిలీల కొరకు పారదర్శకంగా ఉండే కౌన్సెలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.



# పకడ్బందీగా సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లు

## అధికారులతో కలిసి పరిశీలించిన టీడీపీ ఎమ్మెల్యేలు ముక్కు, కాకర్ల, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, టీడీపీ నేత కోటంరెడ్డి

వరికుంటపాడు (చైతన్యరథం): ఈ నెల 29వ తేదీన ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో నిర్వహించనున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం రామాపురంలో జరుగుతున్న ఏర్పాట్లను ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఉండి మాజీ ఎమ్మెల్యే, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న ఏర్పాట్లపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని, పర్యటన పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టం చేశారు.

# కార్యకర్తల భద్రతకు టీడీపీ పెద్దపీట

## రూ. ఐదు లక్షల బీమా చెక్కును అందజేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): కార్యకర్తల భద్రతకు తెలుగుదేశం పార్టీ అత్యున్నత ప్రాధాన్యతనిచ్చిందని, దేశ రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా వారి సంక్షేమానికి బీమా సౌకర్యం ఏర్పాటు చేసిందని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. తాళ్లూరు మండలం లోని మాధవరం గ్రామంలో టీడీపీ కార్యకర్త ఊడిగ నాగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా అతని కుటుంబ సభ్యులకు ఐదు లక్షల నగదు చెక్కును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అందజేశారు. పార్టీ సభ్యత్వం పొంది ఉన్నారు. అందువల్ల వారికి బీమా పరిహారం మంజూరయ్యింది. తెలుగుదేశం పార్టీ తరపున ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కుని మృతుని ఇంటికి వెళ్లి అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటకరంగం కార్పొరేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, టీడీపీ నాయకులు మన్నెం రమేష్, కొత్రపాటి వేణు, రాచకొండ వెంకట్రావు, కైపు నాగార్జున్ రెడ్డి, నవ్వులూరి విద్యాసాగర్, కైపు కోటిరెడ్డి వల్లభనేని సుబ్బయ్య, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# వైసీపీ దోపిడీ వర్సెస్ కూటమి అభివృద్ధి

## స్థానిక ఎన్నికల్లో అవినీతి మూకలను మట్టి కరిపించాలి : ఎమ్మెల్యే ప్రశాంతి పిలుపు

నెల్లూరు (చైతన్యరథం): వీపీఆర్ కార్యాలయంలో బుధవారం కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇటీవల కోవూరులో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం కావడంపై కేడర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షలో పర్యటనలో దొర్లిన చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకుంటూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరును పారదర్శకంగా అంచనా వేసేందుకు అధిష్టానం 'మైటీడీపీ' యాప్‌ను ఉపయోగిస్తోందని తెలిపారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని, కేడర్ భాగస్వామ్యాన్ని తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నందున, నాయకులందరూ 'మైటీడీపీ' యాప్ వినియోగంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, అవసరమైతే తెలిసిన నాయకుల వద్ద శిక్షణ తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో స్థానిక ఎన్నికలు మొదలైనా, అది తమ సొంత బాధ్యతగానే భావించి నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మొదటగా బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, అందరూ తమ సొంత ప్రాంతంగా భావించి కష్టపడాలని ఎమ్మెల్యే సూచించారు. మున్సిపాలిటీలోని 28 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలన్నారు. తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు మంచి చేయడం తప్ప ఎలాంటి తప్పులు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రోజురోజుకూ దిగజారిపోతున్నారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కంటే దోచుకున్న కమీషన్లే ఎక్కువని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బుచ్చిరెడ్డిపాళెంలో మున్సిపల్ కార్యాలయం నిర్మించామని, సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశామని గుర్తుచేశారు. మంగళవారమే హ్యామ్ పథకం కింద రూ.22 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 67జాతీయ రహదారిపై రూ.14 కోట్ల వ్యయంతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరు రోడ్డు మధ్య మల్దేవి కెనాల్‌పై వంతెన పనులు వేగంగా జరుగుతున్నాయని, నూతనంగా అగ్నిమాపక కేంద్రం నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోందని వివరించారు.

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని, ధైర్యంగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అడగవచ్చని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో కనిగిరి రిజర్వాయరు లీకేజ్, సీపేజ్ అయ్యేలా గ్రావెల్ దోచేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో నిర్మించిన ఇళ్లు నిరుపయోగంగా మారాయని, వాటిని త్వరలోనే పరిశీలించి అర్హులైన నిరుపేదలకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు, సీనియర్ నాయకుల సూచనల మేరకే అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.





# స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి

## ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పిలుపు

నెల్లూరు (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ నూతన 72వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కూటమి నాయకత్వం నిర్ణయించే అభ్యర్థికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన ఇంటింటి కార్యక్రమంలో ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ఏ వార్డు ఏ పార్టీకి కేటాయించాలన్నది కూటమి నాయకత్వం నిర్ణయిస్తుందని, టికెట్ ఏ పార్టీకి వచ్చినా కూటమి అభ్యర్థిగా భావించి కలిసి పనిచేయాలని అన్నారు. 72వ వార్డు విషయంలో జహీర్ చాలాకాలంగా తెలుగుదేశం పార్టీతో అనుబంధంగా స్థానికంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆ వార్డు టీడీపీకి కేటాయించిన పక్షంలో ఆయన పేరు అభ్యర్థిత్వ పరిశీలనలో ఉంటుందని, తుది నిర్ణయం మాత్రం కూటమి నాయకత్వానిదేనని స్పష్టం చేశారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన నేపథ్యంలో కొత్త వార్డుల్లో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నాయకత్వంలో నెల్లూరు నగరంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే కేవలం మౌలిక వసతుల కల్పన మాత్రమే కాదని, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం కూడా ముఖ్యమన్నారు. ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలను మెరుగైన ప్రమాణాలతో తీర్చిదిద్దే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మౌలిక వసతులతో పాటు పిల్లలకు నాణ్యమైన విద్య అందినప్పుడే కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనుద్దీన్, ఇంతియాజ్, బాలాజీ, షాహీద్, పాషా, ఇక్బాల్, ఖుద్దుస్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అఖండంగా బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవాలు



తిరుమల (చైతన్యరథం): సమష్టి కృషితోవేంకటేశ్వరుడి సాలకట్ల బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా ముగిశాయని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేసిన అర్చకులు, అధికారులు, ఉద్యోగులు, పోలీసు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రహ్మోత్సవాల మొదటి 8 రోజుల్లో 5.76 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. అలాగే హుండీ ద్వారా శ్రీవారికి 29 కోట్ల రూపాయల ఆదాయం లభించిందన్నారు. 21.80 లక్షల మందికి అన్నప్రసాద వితరణ చేశామని అన్నారు. 2.04 లక్షల మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించారని.. 33 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 15న శ్రీవారికి సీఎం చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించారని.. 2027 టీటీడీ డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారని తెలిపారు. పునరుద్ధరించిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులు, నందకం యాప్, భక్తుల కోసం గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించామన్నారు. లక్షలాది మంది భక్తులకు వాహన సేవలతో పాటు మూలమూర్తి దర్శనం కల్పించామని వివరించారు. అలిపిరి సమీపంలో 50 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు ప్రణాళికలు రూపొందించామని టీటీడీ చైర్మన్ వెల్లడించారు. తిరుమల, తిరుపతిలో పచ్చదనం పెంపునకు 'వృక్ష గోవిందం' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. శ్రీవారి సేవ, వైద్య సేవల బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. టీటీడీ ఉద్యోగుల హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులకు రూ.230 కోట్లు కేటాయించామన్నారు. గరుడసేవ రోజున తిరుమలకు వచ్చిన భక్తులందరికీ దర్శనం కల్పించామని తెలిపారు. గరుడసేవ రోజు భక్తులతో ప్రత్యక్షంగా మాట్లాడామని.. టీటీడీ ఏర్పాట్లపై వారు సంతోషం వ్యక్తం చేశారన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి టీటీడీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. మొట్ట మొదటిసారిగా 20 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం నుంచి 295 కళాబృందాలకు బ్రహ్మోత్సవ ప్రదర్శనకు అవకాశం కల్పించామని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. వాహన సేవల ముందు 7,871 మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు చేశారని.. గరుడసేవ రోజు 14 రాష్ట్రాల నుంచి 32 కళాబృందాలు.. 916 మంది కళాకారులు ప్రదర్శనలు చేశారని తెలిపారు. తొలిసారిగా బ్రహ్మోత్సవాల్లో విదేశీ కళా బృందాలు ప్రదర్శనలు ఇచ్చాయన్నారు. వాహన సేవల ముందు 7,871 మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు చేశారని.. గరుడసేవ రోజు 14 రాష్ట్రాల నుంచి 32 కళాబృందాలు.. 916 మంది కళాకారులు ప్రదర్శనలు చేశారని తెలిపారు. తొలిసారిగా బ్రహ్మోత్సవాల్లో విదేశీ కళా బృందాలు ప్రదర్శనలు ఇచ్చాయన్నారు. జర్మనీ, సింగపూర్ కళాబృందాల ప్రదర్శనలకు విశేష స్పందన లభించిందని వెల్లడించారు. ఉత్తమ కళాప్రదర్శన చేసిన బృందాలకు ప్రతి రోజూ ఈవో ముద్దాడ రవిచంద్ర సన్మానం చేశారన్నారు.




# ఉపాధ్యాయుల జోలికొస్తే ఉతికారేస్తాం

## వైసీపీ మూకలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక

అనంతపురం (చైతన్యరథం): వైసీపీ గూండాల భౌతిక దాడి అత్యంత దుర్మార్గమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఖండించారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా హింస, దాడులే ఆ పార్టీ నైజమన్నారు. శాంతియుతంగా ఉండే ఉపాధ్యాయులపై దాడులు చేసి వైసిపి తన "గొడ్డలి పార్టీ" సంస్కృతిని మళ్లీ నిరూపించుకుందన్నారు. ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను ముంచి.. ఇప్పుడు ఉద్యోగాలు సాధించిన యువతపై దాడులు చేస్తారా అని నిలదీశారు. ఉదయం లేచినప్పటి నుంచి నారా లోకేష్, మెగా డీఎస్సీపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీ నియామకాలను అత్యంత వేగంగా, పారదర్శకంగా నిర్వహించారన్నారు. అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో ఫిర్యాదు చేయాలి కానీ.. రోడ్లపై పడి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇలా ఉపాధ్యాయులతో ఆటలాడుతారా నిలదీశారు. శాప్ కార్యాలయం వద్ద దాడి చేసినవారిని ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. రాష్ట్రంలో అశాంతిని, రౌడీయిజాన్ని ప్రభుత్వం ఎంతమాత్రం సహించదన్నారు. దాడికి పాల్పడిన వైసీపీ గుండాలు తప్పించుకోలేరన్నారు. తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని, వారి ఉద్యోగ భద్రతను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తుగ్లక్ పాలనలో జీతాలు ఇవ్వక, ఉపాధ్యాయులను అవమానించిన చరిత్ర మూటగట్టుకున్నారన్నారు. గత పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తేలేదన్నారు. కానీ రాష్ట్రాన్ని మాత్రం లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. విజయవాడ దాడి ఘటన వైసీపీ కుట్రలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. ఇప్పటికైనా దాడుల సంస్కృతిని మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# కోలాహలంగా వినాయక నిమజ్జనం



కర్నూలు (చైతన్యరథం): నగరంలో 9 రోజులపాటు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి తరలివెళ్లాడు. వాహనాల మీద ఆశీనుడైన గణనాథుని ఊరేగింపు ఎదుట పిల్లలు, పెద్దలు ఆనందంతో చిందులు వేశారు. చిన్నా, పెద్ద విగ్ర హాలు కలిపి సుమారు 2 వేల విగ్రహాలను ప్రతిష్ఠించగా, నగరంలో వినాయక ఘాట్‌తో పాటూ నన్నూరు టోల్‌గేట్, ఉలిందకొండ హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. నగరపాలక సంస్థ అధి కారులు భారీ క్రేన్‌లను విగ్రహాల నిమజ్జనా నికి ఏర్పాటు చేశారు. గణేశ నవరాత్రి ఉత్సవాల్లో పలువురు ప్రజాప్రతినిధులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయక ఘాట్‌లో ఊరేగింపుగా తీసుకువచ్చిన గణేశ విగ్రహాలను నిమజ్జనం చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత ఘా ట్‌కు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాలను ప్రారంభించారు. భరతమాత, బాల గంగాధర తిలక్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఘాట్‌ను పరిశీలించి గణేశ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులతో మాట్లాడారు. రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ హాజరై వేడుకల పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం లాంఛనంగా విగ్రహాల నిమజ్జనాన్ని ప్రారంభించారు. టీజీ వెంకటేశ్ సతీమణి రాజ్యలక్ష్మి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, గణేశ ఉత్సవ సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పాల్గొ న్నారు. గోకరాజు గంగరాజు మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో కూడా విజయవంతంగా నిర్వహించడానికి టీజీ వెంకటేశ్, మంత్రి టీజీ భరత్ కృషి అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహ నరెడ్డి, గణేశ మహోత్సవ కేంద్ర సమితి రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల రమణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వేణుగోపాల్, డాక్టర్ ఎం. నాగఫణిశాస్త్రి, జిల్లా, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రంగస్వామి, వర్మ, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. కేసీ కెనాల్ ఘాట్ వద్ద సంస్కార భారతి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు అతిథులు జ్ఞాపికలు, ప్రశంసాపాత్రాలు అందజేశారు.



# స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యం కావాలి

## పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

అనంతపురము (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల మూడో బుధవారం నిర్వహించే నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఆలయ కమిటీ చైర్మన్లు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమష్టిగా సిద్ధం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని 62 డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను విజయపథంలో నడిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్, ప్రతి పంచాయతీలో పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణను రూపొందించుకోవాలని, స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలతో నిరంతరం మమేకం కావాలని నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. పార్టీ అధిష్ఠానం సూచనలు, ఆదేశాలను ప్రతి స్థాయిలో అమలు చేస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఆలయ కమిటీ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ + సీబీఎన్ = నారా లోకేష్



- ఆయన విషయంలో ఆనాడు తప్పుగా అంచనా వేశాం
- ఇప్పటి లోకేష్‌ను చూస్తే గర్వంగా ఉంది
- ఎన్ఆర్ఐ టీడీపీ గ్లోబల్ అధ్యక్షుడు డాక్టర్ గురురాజా



(అమరావతి-చైతన్యరథం)

నారా లోకేష్‌లో ఆయన తాత నందమూరి తారక రామారావు, తండ్రి నారా చంద్రబాబు నాయుడు ఇద్దరి లక్షణాలు కలగలసి ఉన్నాయని ఎన్ఆర్ఐ టీడీపీ గ్లోబల్ అధ్యక్షుడు పిల్లి గురు రాజా అభివర్ణించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన లోకేష్ వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాల గురించి మాట్లాడుతూ... "నందమూరి తారక రామారావు మాస్ అప్పీల్, నారా చంద్రబాబునాయుడు క్లాస్ రెండింటినీ కలిపితే వచ్చే రూపమే నారా లోకేష్. నారా లోకేష్‌లో నందమూరి తారక రామారావు అచంచలమైన ధైర్యం, నారా చంద్రబాబునాయుడు విజన్ ఇమిడి ఉన్నాయి. సాధారణంగా రాజకీయ నాయకులంటే ఆడంబరం, అధికారం ప్రదర్శిస్తారనే అభిప్రాయం ప్రజల్లో ఉంటుంది. నేను కూడా తొలిసారి లోకేష్‌ని కలిసినప్పుడు ఇలాంటి అంచనాలే వేసుకున్నాను, లోకేష్ ఎలా ప్రవర్తిస్తారో గమనించాలను కున్నానని గుర్తు చేసుకున్నారు. వారి తొలి భేటీలో జరిగిన సంఘటన గురించి తెలియజేస్తూ నారా లోకేష్ ప్రవర్తన నన్ను ఆశ్చర్యపరిచింది' అని చెప్పారు.

డల్లాస్‌లో నారా లోకేష్‌తో 2013లో తన తొలి భేటీని గుర్తు చేసుకుంటూ... 'నేను, రవి వేమూరు కలిసి విమానాశ్రయంలో నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు వెళ్ళాం. ఆ రోజు మేము విమానాశ్రయంలో లోకేష్‌ని కలిశాము. అప్పట్లో రాజకీయ నాయకుల గురించి మాకు ఒక అభిప్రాయం ఉండేది. ఒకవేళ లగేజీ వచ్చిన తర్వాత లోకేష్ మమ్మల్ని సూట్ కేసులు మోసి కారులో పెట్టమని అడిగితే, అదే ఆయనతో మా చివరి ప్రయాణం అవుతుందని అప్పటికే మేము నిర్ణయించుకున్నాము. కానీ జరిగింది పూర్తిగా భిన్నంగా ఉంది. నారా లోకేష్ స్వయంగా ఆయన లగేజీతో పాటు మా సూట్ కేసులను కూడా తీసుకుని కారులో పెట్టారు. ఆ ఒక్క సంఘటన నారా లోకేష్ ఎలాంటి వ్యక్తో మాకు చూపించింది" అని డాక్టర్ గురురాజా చెప్పారు.

నారా లోకేష్ ఆలోచనా విధానం కూడా ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని డాక్టర్ గురురాజా అన్నారు. "మీలాంటి చిన్న చిన్న నీటి బిందువులతోనే ఈ సముద్రం ఏర్పడింది. మీరు వచ్చి దానిలో కలిస్తే, మీరు కూడా సముద్రం అవుతారు" అని పార్టీ కార్యకర్తలతో చెప్పే విశాల హృదయం నారా లోకేష్ ది. కార్యకర్తలే పార్టీకి బలం, నాయకులు వస్తూ పోతూ ఉంటారు... కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారని లోకేష్ బలంగా నమ్ముతారు" అని డాక్టర్ పిల్లి గురురాజా అన్నారు.

'యువగళం పాదయాత్రలో లోకేష్ ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో మనం చూశాము. ఆయన ఒకసారి మాట ఇస్తే, దానికి కట్టుబడి ఉంటారు. ఆ మాటను నిలబెట్టుకోవడానికి సాక్షాత్తు దేవుళ్ళే అడ్డువచ్చినా వెనక్కి తగ్గరని అనిపిస్తుంది" అని డాక్టర్ గురురాజా అన్నారు. ఆ రోజు తాము కలిసిన నిరాడంబర వ్యక్తి నేడు కోటి మంది పసుపు సైన్యానికి నాయకత్వం వహించే నాయకుడిగా ఎదగడం చూస్తుంటే గర్వంగా ఉందని డాక్టర్ గురురాజా పేర్కొన్నారు.



## 'శ్రీమద్భగవద్గీత' ఆడియో ఆల్బమ్ ఆవిష్కరించిన మారిషస్ రాష్ట్రపతి

### 700 శ్లోకాలను స్వరపరిచి గానం చేసిన డాక్టర్ గజల్ శ్రీనివాస్

**మారిషస్:** ప్రపంచ ప్రఖ్యాత గజల్ గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ రూపొందించిన 'శ్రీమద్భగవద్గీత–ఆంగ్ల ఆడియో ఆల్బమ్'ను మారిషస్ రాష్ట్రపతి ధరమ్‌బీర్ గోకుల్ దంపతులు ఆవిష్కరించారు. మారిషస్‌లోని శ్రీహరిహర దేవస్థానం కళాజ్యోతి ప్రాంగణంలో ఈ వేడుక జరిగింది. ఈ ఆడియో ఆల్బమ్‌లో శ్రీమద్భగవద్గీతలోని మొత్తం 700 శ్లోకాలను డాక్టర్ గజల్ శ్రీనివాస్ స్వరపరిచి గానం చేశారు. కోల్‌కతాలోని అద్వైత ఆశ్రమానికి చెందిన స్వామి స్వరూపానంద అందించిన ఆంగ్ల అనువాదాన్ని ఆధారంగా తీసుకోగా గీతా తాత్పర్యాలకు ఎన్.పార్థసారథి ఆంగ్లంలో స్వరాన్ని అందించారు. శ్రీమద్భగవద్గీతను ప్రపంచంలోని 100 భాషల్లో అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేపట్టిన పవిత్రమైన గ్లోబల్ గీతా ఉద్యమాన్ని రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని బృందావన పార్థసారథి సమన్వయం చేసి నిర్వహించారు. కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న రోడ్లు, భవనాల శాఖా మంత్రి అజయ్ గున్నెస్, ఆర్థిక శాఖ మంత్రి జ్యోతి జీతన్, ప్రధాన కార్యదర్శి సురేష్ సీబాలక్ తదితరులకు మారిషస్ రాష్ట్రపతి ధరమ్‌బీర్ గోకుల్ శ్రీమద్భగవద్గీత ఆడియో పెన్ డ్రైవ్‌లను అందజేశారు. భారతీయ ఆధ్యాత్మిక సంపదను తన గానం ద్వారా ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతో డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేపట్టిన గ్లోబల్ గీతా మిషన్‌లో ఈ ఆంగ్ల శ్రీమద్ భగవద్గీత ఆడియో ఆల్బమ్ లోకార్పణం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

## ఆస్టిన్ పాఠశాల పునః ప్రారంభం... అద్భుతం





**ఆస్టిన్:** ఆస్టిన్ పాఠశాల, విశ్వ గురుకులం 2026–27 విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించాయి. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి తెలుగు కుటుంబాల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ సంవత్సరం ఆస్టిన్ తెలుగు కుటుంబాలు చూపించిన అపూర్వ స్పందన ప్రత్యేకంగా నిలిచింది. పాఠశాల స్వచ్ఛంద సేవకులు ఆస్టిన్ ప్రాంతంలోని తెలుగు కుటుంబాలను వ్యక్తిగతంగా సంప్రదించి, పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రోత్సహించారు. దేశవ్యాప్తంగా అత్యధిక పాఠశాల నమోదులు సాధించిన నగరంగా ఆస్టిన్ నిలిచింది.

శ్వేత వేలగలేటి, రాజేష్ గంగబత్తిన, శ్రీదేవి కోట, రామ్‌శ్యామ్ భామిడిపాటి, వల్లీ భామిడిపాటి, కీర్తి సుష్మిత బుద్ధ, అనూష చిట్టురి, వాసవి భవాన్సిమి ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. వంశీ భారద్వాజ్, అర్జున్ కూర, శ్రీనివాస్ బత్తుల, మణి చెన్నుబట్ల స్వచ్ఛంద సేవకులుగా విశ్వ గురుకులం కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

సహ అధ్యక్షురాలు రజని మారం ఆస్టిన్ పరిసర ప్రాంతంలో కార్యక్రమాల విస్తరణకు నాయకత్వం వహిస్తూ తెలుగు కుటుంబాలను వ్యక్తిగతంగా కలుసుకుని మాతృ భాష ప్రాధాన్యతను, మన భాషను భావితరాలకు అందించాల్సిన బాధ్యతను వివరిస్తున్నారు. కార్యక్రమాల నిర్వహణ, సమన్వయంలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. విశ్వగురుకులం కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న రామ్ మారం తరగతుల పునఃప్రారంభ వేడుకలో పాల్గొన్నారు. పాఠశాల, గురుకుల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వాటి ప్రయోజనాలను మరింత మందికి చేరేలా సహకరించాలని తల్లిదండ్రులను కోరారు.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్, కార్యవర్గం ఈ కార్యక్రమాల విజయానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు. తెలుగు భాష, భారతీయ సంస్కృతులను ఉత్తర అమెరికా వ్యాప్తంగా భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నారు.





## సుఖీభవ ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**ఫ్రిస్కో:** తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (TANTEX), టెక్సాస్ ఇండో–అమెరికన్ ఫిజిషియన్స్ సొసైటీ (TIPS) భాగస్వామ్యంతో ఫ్రిస్కోలోని Rejoice Lutheran Churchలో నిర్వహించిన సుఖీభవ ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఇంటర్నల్ మెడిసిన్/ఫ్యామిలీ ప్రాక్టీస్, కార్డియాలజీ, న్యూట్రిషన్, ఎండో క్రైనాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, రుమటాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, స్లీప్ మెడిసిన్ తదితర వైద్య విభాగాలకు చెందిన నిపుణులు ప్రజలకు ఉచిత వైద్య సలహాలు ఇచ్చి ఆరోగ్య అవగాహన కల్పించారు. ఫ్రిస్కో మేయర్ మార్క్ హిల్ శిబిరాన్ని సందర్శించి కమ్యూనిటీ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. TANTEX అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి మాట్లాడుతూ... "సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి వైద్య నిపుణుల సలహాలను అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యం. ఉచిత ఆరోగ్య శిబిరానికి కమ్యూనిటీ సభ్యుల నుంచి లభించిన స్పందన ఎంతో ఆనందాన్ని కలిగించింది.' అన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్యులు, స్పాన్సర్లు, వాలంటీర్లు, మీడియా భాగస్వాములకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఈసీ నియామక చట్టంపై సుప్రీంలో భిన్న తీర్పులు

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా ఈసీలు సంధు, జోషి అభిప్రాయాలతోనే అన్ని నిర్ణయాలు జరుగుతున్నాయని వివరణ




కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 కొత్త చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భిన్నమైన తీర్పులు వెలువడ్డాయి. ఈ పిటిషన్లను విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి పంపాలనే అంశంపై ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏకీభవించలేకపోయింది. ఈ కేసును విచారించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్.సి. శర్మలతో కూడిన ధర్మాసనం కేసును విస్తృత ధర్మాసనానికి నివేదించాలా వద్దా అనే అంశంపై చెరో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థాగత ఐక్యత దృష్ట్యా ఈ అంశంపై ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు ఇచ్చి ఉంటే బాగుండేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. అభిప్రాయ భేదాలు తలెత్తడం వల్లే సుదీర్ఘమైన ఉత్తర్వులు రాయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తీర్పు సందర్భంలో జస్టిస్ దీపాంకర్ దత్తా కొన్ని సంచలన, కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాలకులు చట్టానికి లోబడి ఉండాలి.. వారెవరూ చట్టానికి అతీతులు కారు' అని స్పష్టం చేశారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలు లేదా అభీష్టం ప్రకారం కాకుండా, రాజ్యాంగం, చట్టాల పరిధిలోనే పరిపాలన సాగాలని ఉద్ఘాటించారు. ఇదిలావుండగా జడ్జీల నియామకం, కొలీజియం వ్యవస్థపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించింది.'జడ్జీలే తమ సహచర జడ్జీలను నియమించుకుంటున్నారు' అనే వార్తలు లేదా ప్రచారం తీవ్ర అసత్యమని తేల్చిచెప్పింది. అభ్యర్థుల పరిశీలన, ఎంపిక విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇంటెలిజెన్స్ బ్యూరో, ఇతర నిఘా వర్గాల పాత్ర ఎంతో స్పష్టంగా ఉంటుందని వివరించింది. కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)లో విభేదాలు తలెత్తాయన్న వార్తలు దుమారం రేపుతున్న నేపథ్యంలో.. ఎన్నికల సంఘం వర్గాలు స్పందించాయి. ఆ ఆరోపణల్ని ఖండిస్తూ.. ఎన్నికల కమిషనర్ల మధ్య ఎలాంటి అధికారిక విభేదాలూ లేవని తెలిపాయి. కమిషనర్లు చేసిన కొన్ని పరిశీలనలను మాత్రమే అధికారులు పరిశీలించారని పేర్కొన్నాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా ఈసీలు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభిప్రాయాలతోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నట్టు వెల్లడించాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(సర్) సహా అన్ని నిర్ణయాలూ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో, ఏకాభిప్రాయంతోనే జరిగాయని స్పష్టం చేశాయి. ఈ కమిషన్‌లో ఏదైనా అంశంపై ఇద్దరు సభ్యులు ఏకాభిప్రాయానికి వస్తే మెజారిటీ నిర్ణయం అమలయ్యే నిబంధన ఉన్నప్పటికీ.. 'సర్' సహా కీలక నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. 10 నెలల్లో కనీసం 14 సార్లు కొన్ని నిర్ణయాలపై అభ్యంతరం వ్యక్తం చేసినట్టు ఓ ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. ముఖ్యంగా ఓటర్ల జాబితా, ఫారమ్-6లో మార్పులు, ఓటర్ల సమాచారాన్ని కేంద్రీకృతం చేయడం వంటి అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు తెలిపింది. ఓటర్ల నమోదు నిబంధన-1960లో సవరణలు చేయకుండా చట్టబద్ధమైన ఫారమ్‌లో మార్పులు చేయడం చట్టవిరుద్ధం, అనధికారికమని పేర్కొన్నట్లు వెల్లడించింది. అభ్యంతరాలు ఉన్నప్పటికీ వాటిని సవరించలేదని తర్వాత వాటిని సంధు నమోదు చేశారని కూడా పేర్కొంది.



# సినీతారలు వెలుగు దివ్వెలై వెలగాలి

## హానికర ఉత్పత్తుల ప్రచారంపై రాష్ట్రపతి ముర్ము కీలక వ్యాఖ్యలు

సినీ నటులు తమకున్న ప్రజాదరణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను ప్రచారం చేసే ముందు వారు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారామె. అయితే.. ముర్ము వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో చర్చలు జోరందుకున్నాయి. హానికరమన్న ప్రొడక్ట్స్‌ను ప్రచారం చేయొద్దని చెబుతున్నప్పుడు, వాటి తయారీ, విక్రయాలపై ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రపతి ముర్ము సినీ ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా యువత, పిల్లలపై సినీ తారలు చూపే ప్రభావాన్ని ప్రస్తావించారు. ప్రముఖుల మాటలు, చేతలు కోట్లాది మంది ప్రజల నిర్ణయాలను ప్రభావితం చేస్తాయన్న ఆమె.. వాటిని సమాజహితానికి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. 'రియల్ స్టార్స్ వెలుగును పంచాలి.. చీకటిని కాదు' అన్న ఆమె వ్యాఖ్యలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులకు ప్రచారకర్తలుగా వ్యవహరించడానికి ముందు వారు సామాజిక బాధ్యతను గుర్తుంచుకోవాలని ఆమె పరోక్షంగా సూచించారు.

# పీఓకేలో మారణహోమంపై సమగ్ర విచారణ జరగాలి

## ఐరాసాలో పాక్‌ను ఎండగట్టిన కశ్మీరీ యువతి



పీఓకేలో సామాన్య పౌరుల్ని పాక్ దళాలు అన్యాయంగా పొట్టన పెట్టుకుంటున్నాయని ఓ కశ్మీరీ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మారణహోమంపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద బాధితుల కోసం పనిచేసే ఏటీవీకే సంస్థ తరఫున తస్లీమా అఖ్తర్ జెనీవాలోని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి 63వ సమావేశంలో తాజాగా ప్రసంగించారు. తమ కనీస హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరుల్ని పాక్ దళాలు చంపేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు జరుగుతున్నాయని ఆమె మానవ హక్కుల మండలి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సమస్యల పరిష్కారానికి, తమ హక్కుల సాధనకు ఆవామీ యాక్షన్ కమిటీతో పాటు ఇతర పౌర సంస్థలు నిరసనలు చేపడుతున్నాయని తెలిపారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని పాక్ భద్రతా దళాలు కాల్చి చంపుతున్నాయని ఆరోపించారు. 'వందల మంది కార్యకర్తలను పాక్ దళాలు కాల్చి చంపాయి. కీలక నేతలను నిర్బంధించాయి. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. అక్కడి రాజకీయ అస్థిరతకు, ప్రజల అసంతృప్తికి ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి' అని ఆమె అన్నారు. ఈ విషయంలో యూఎన్ మానవ హక్కుల మండలి తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఈ దారుణాలపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి. ప్రతి మరణం వెనకున్న నేపథ్యం, ఇతర వివరాలను అందరికీ తెలియజేయాలి' అని ఆమె డిమాండ్ చేశారు. పాక్ పాలకుల వైఫల్యాలను కూడా ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. 'భారత్‌లోని జమ్మూకశ్మీర్‌లో నైపుణ్యాలు మొదలు అన్ని కోణాల్లో అభివృద్ధి జరుగుతోంది. స్థానిక వ్యాపారులకు అవకాశాలు పెరిగాయి., స్మార్ట్ సిటీలు, గ్రామీణ మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధిని మరింత వేగవంతమైంది' అని ఆమె చెప్పారు.

# ఆస్పత్రుల్లో జన్మించే పసిపిల్లలకు బంగారు ఉంగరాలు



ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించే పసిపిల్లల కోసం అమలు చేయనున్న మేనమామ బంగారు ఉంగరం కానుక పథకం ప్రారంభోత్సవం మదురై రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఈ పథకం ప్రారంభోత్సవాన్ని ఉసిలంపట్టి ప్రభుత్వ ఆస్పత్రిలో జరపాలని నిర్ణయించామని, భద్రత తదితర కారాణాల దృష్ట్యా ప్రారంభోత్సవ స్థలాన్ని మార్చినట్లు వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించే పసికందులకు మేనమామ బంగారు ఉంగరం పథకం కింది గ్రాము బరువున్న ఉంగరాన్ని కానుకగా ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. ఈ పథకం జూన్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో జన్మించిన పసికందులకు కూడా వర్తిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ నెల 28న ఈ పథకాన్ని మదురై సమీపం ఉసిలంపట్టిలో ప్రారంభించాలని అనుకున్నారు. పసికందులకు పంపిణీ చేయడానికి తెప్పించిన వెయ్యికి పైగా బంగారు ఉంగరాలను మదురై రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రి, తిరుమంగళం, ఉసిలంపట్టి, మేలూరు ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రపరించారు. ఆలోగా భద్రతా కారణాల దృష్ట్యా ఈ పథకాన్ని మదురై రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 28న ఆ ఆసుపత్రి వద్ద ముఖ్యమంత్రి విజయ్ 50 మంది పసిపిల్లలకు బంగారు ఉంగరాలను పంపిణీ చేయనున్నారు. అదే రోజు మదురైలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జన్మించే పసికందులకు కూడా ఆయన బంగారు ఉంగరాలను తొడగనున్నారు.



# బీజేపీలో కీలక మార్పులు

## 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ ఇన్‌ఛార్జ్‌లు, కో ఇన్‌ఛార్జ్‌ల నియామకం

బీజేపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ ఇన్‌ఛార్జ్‌లు, కో ఇన్‌ఛార్జ్‌లను అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం ఈ నియామకాలను ప్రకటించారు. అందులో భాగంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీకి హరియాణా, ఛత్తీస్‌గఢ్ బాధ్యతలు అప్పగించగా ఆ రెండు రాష్ట్రాలకు సిద్ధార్థ్ శంభు కో ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్ పార్టీ వ్యవహారాల బాధ్యతలను సునీల్ బన్సల్‌కు అప్పగించారు. తెలంగాణకు అభయ్ పాటిల్, రేఖా శర్మ కో-ఇన్‌ఛార్జ్‌లుగా నియమితులయ్యారు. బెంగాల్‌కు లాల్ సింగ్ ఆర్య, రాజేంద్ర సింగ్, పింకీ కుష్వాహ్ కో-ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరించనున్నారు. దేశంలో కీలకంగా భావించే ఉత్తర్‌ప్రదేశ్ పార్టీ వ్యవహారాలను జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే పర్యవేక్షించనున్నారు. జగదీశ్ పటేల్, మేధా కులకర్ణి, ప్రదీప్ శర్మ, అనంత్ ఓజా సహకార బాధ్యతలు నిర్వర్తించనున్నారు. మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా బీజేపీ ఉపాధ్యక్షుడు బైజయంత్ జయ్ పాండా నియమితులవ్వగా.. అమిత్ మాలవీయ, సదానంద్ షెట్ తానవాడే, కమల్‌జీత్ సెహ్రావత్ కో-ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక.. ఢిల్లీ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ నేత వినయ్ సహస్రబుద్ధేను నియమించారు. జమ్యాంగ్ త్సెరింగ్ నంగ్యాల్, దర్శనా జర్దోష్ కో-ఇన్‌ఛార్జ్‌లుగా ఉంటారు. బీజేపీ మరో ఉపాధ్యక్షుడైన రామ్ మాధవ్‌కు ఉత్తరాఖండ్ బాధ్యతలు అప్పగించగా అరవింద్ మీనన్, బాన్సురీ స్వరాజ్ ఆయనకు అసోసియేట్స్‌గా నియమితులయ్యారు. ఈ జాబితాలో తమిళనాడు బాధ్యతలను రామ్ మాధవ్‌కు కాకుండా ఇతర నాయకులకూ అప్పగించారు. మరోవైపు.. పార్టీ కమ్యూనికేషన్ విభాగంలోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా విభాగం, సోషల్ మీడియా యూనిట్‌ను కలుపుకునే కమ్యూనికేషన్ విభాగానికి అనిల్ బలూనీ సమన్వయకర్త నియమితులయ్యారు. ఇటీవల నేషనల్ మీడియా విభాగం కో కన్వీనర్‌గా నియమితులైన ఆషిశ్ ఉషా అగర్వాల్‌కు కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు.

# 'సూపర్ ఎలినినో' ముప్పు

## పెరగనున్న ఎండ వేడిమి... ప్రపంచవ్యాప్తంగా 4.5 లక్షల ప్రాణాలు బలికానున్నట్లు అంచనా

## భారత్‌లోనే 15,800 మరణాలకు అవకాశం: 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల కారణంగా రానున్న రోజుల్లో తీవ్ర ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' నివేదిక హెచ్చరించింది. 'సూపర్ ఎల్‌నినో' ఎఫెక్ట్ వల్ల 2026 సెప్టెంబరు నుంచి 2027 ఫిబ్రవరి మధ్య కాలంలో ఎండ వేడిమికి తాళలేక ప్రపంచవ్యాప్తంగా కనీసం 4.5 లక్షల మంది చనిపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. సాధారణ రోజుల్లో నమోదయ్యే సగటు మరణాల కంటే ఇవి అదనమని సదరు నివేదిక పేర్కొంది. 1996–2025 మధ్య కాలంలోని వాతావరణ డేటాను బేస్‌లైన్‌గా తీసుకుని ఈ నివేదికను తయారు చేశారు.

భారీ మూల్యం చెల్లిస్తున్న పేద దేశాలు: ఈ నివేదిక ప్రకారం వాతావరణ మార్పుల వల్ల ధనిక దేశాల కంటే పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలే ఎక్కువ నష్టపోతున్నాయి. ఆఫ్రికాలోని 'సాహిల్ రీజియన్' పరిధిలోని 9




దేశాల్లో వేడిమి కారణంగా అదనంగా 66,800 మంది మరణించే అవకాశం ఉంది. ఇందులో అత్యధికంగా నైజీరియాలో 31,400, సుడాన్‌లో 17,500, నైజర్‌లో 10,000, ఛాడ్‌లో 8,000 మరణాలు సంభవించవచ్చని అంచనా వేశారు. ఆగ్నేయాసియా పరిధిలోని ఫిలిప్పీన్స్, వియత్నాం, థాయిలాండ్, కాంబోడియాల్లో కలిపి 19,400 మరణాలు, ఒక్క ఇండోనేషియాలోనే 19,300 మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. విపరీతమైన ఉష్ణోగ్రతల వల్ల భారత్‌లో 15,800, బ్రెజిల్‌లో 13,300 అదనపు మరణాలు చోటుచేసుకునే అవకాశముందని వెల్లడించింది.

ప్రపంచ వాతావరణ సంస్థ లెక్కల ప్రకారం ఎల్‌నినో ప్రభావం రాబోయే రోజుల్లో మరింత బలపడనుంది. నవంబరు, డిసెంబరు నెలల్లో ఇది తీవ్ర స్థాయికి చేరుకుని 2027 ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. పసిఫిక్ సముద్రంలో ఉష్ణోగ్రతలు బాగా పెరిగే అవకాశం ఉందని అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. ఈ ముప్పును ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు ముందుస్తుగా హీట్ వార్నింగ్స్ జారీ చేయడం, కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సౌకర్యాలు పెంచడం, ఆరోగ్య వ్యవస్థను సిద్ధం చేయాలని క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ సూచించింది.

# శ్రీలంకలో ఈస్టర్ బాంబింగ్స్ కేసు

**15 మందికి 200 ఏళ్లకు పైగా జైలు శిక్ష**

శ్రీలంకలో ఏడేళ్ల క్రితం అంటే 2019లో జరిగిన మారణ హోమం పెను విషాదాన్ని మిగిల్చింది. ఈస్టర్ ఆదివారం నాటి ఆ ఆత్మాహుతి బాంబు దాడుల్లో 270 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో కొలంబో హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం తాజాగా సంచలన తీర్పు వెలువరించింది. నిందితుల్లో 15 మందిని దోషులుగా నిర్ధారించి వారికి 200 నుంచి 260 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును ప్రకటించిన కోర్టు... ప్రధాన నిందితుడిగా ఉన్న నౌఫర్ మౌలవితోపాటు మిగతా వారికి శిక్షలు ఖరారు చేసింది. దోషుల్లో ఒకరికి 260 ఏళ్లు, నలుగురికి 240 ఏళ్లు, ఐదుగురికి 220 ఏళ్లు, మరో ఐదుగురికి 200 ఏళ్ల చొప్పున జైలుశిక్ష విధించింది. ఇదే కేసులో సరైన ఆధారాలు లేకపోవడంతో మరో 9 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. దోషుల ఆస్తులను ప్రభుత్వపరం చేయాలని కూడా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిజం యాక్ట్ కింద వీరిని దోషులుగా నిర్ధారించారు.

2019 ఏప్రిల్ 21న ఈస్టర్ పండుగ రోజున శ్రీలంకలోని మూడు చర్చిలు, మూడు విలాసవంతమైన హోటళ్లపై ఏకకాలంలో ఆత్మాహుతి



దాడులు జరిగాయి. ఐసిస్ ప్రేరణతో స్థానిక ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ 'నేషనల్ తౌహీద్ జమాత్' ఈ ఘాతుకానికి పాల్పడింది. ఈ మారణ హోమంలో 45 మంది విదేశీయులు సహా సుమారు 270 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 500 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శ్రీలంక అంతర్యుద్ధం ముగిసిన తర్వాత దేశంలో జరిగిన అత్యంత భయంకరమైన ఉగ్ర దాడిగా ఇది నిలిచిపోయింది.

# ఇక నుంచి... ఆ పేరుతోనే పిలవాలంట!

## ఏఐకి కొత్త పేరు పెట్టిన డొనాల్డ్ ట్రంప్

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)కి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పేరు పెట్టారు. ఇకపై 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)'కు బదులుగా 'సూపర్ ఇంటెలిజెన్స్ (SI)' అనే పదాన్ని వాడాలని నిర్ణయించారు. 'ఆర్టిఫిషియల్' అంటే నకిలీ అన్న భావన వస్తోందని, ఈ సాంకేతికత నిజమైనదే కాబట్టి ఆ పేరు సరైంది కాదని ట్రంప్ అన్నారు. న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ



ప్రకటన చేశారు. ఇకపై అమెరికా ప్రభుత్వ పత్రాల్లో 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పదమే కనిపిస్తుందని చెప్పారు. ఇతర దేశాలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఏఐపై ప్రపంచవ్యాప్తంగా నియంత్రణ తీసుకురావాలన్న ప్రయత్నాలను ట్రంప్ వ్యతిరేకించారు. సాంకేతికత అభివృద్ధిని అడ్డుకునే అంతర్జాతీయ వ్యవస్థను అమెరికా అంగీకరించబోదని స్పష్టంచేశారు. అయితే ఏఐతో కొత్త సవాళ్లు వస్తాయని చెప్పారు. అవసరమైనప్పుడు న్యాయ శాఖ, చట్టాన్ని అమలుచేసే ఇతర సంస్థలు చర్యలు తీసుకుంటాయని తెలిపారు. అత్యాధునిక ఏఐ, రోబోలు మానవాళికి పెనుముప్పుగా మారొచ్చన్న హెచ్చరికలను ట్రంప్ కొట్టిపారేశారు. ఏఐ భవిష్యత్తులో పారిశ్రామిక విప్లవం, ఇంటర్నెట్ కంటే పెద్ద మార్పు తీసుకురావచ్చన్నారు. ఈ సాంకేతికత అభివృద్ధిని అడ్డుకునే చర్యలు తీసుకోబోమని చెప్పారు.

ఏఐలో ఏ దేశం ముందుంటే దానిదే ప్రపంచంలో పైచేయి అవుతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ప్రస్తుతం చైనా కంటే చాలా ముందుందన్నారు. ఈ ఆధిక్యాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పేరును అన్ని ఏఐ వ్యవస్థలకు వాడతారా..? అత్యాధునిక మోడళ్లకు మాత్రమే పరిమితం చేస్తారా..? అన్నది ట్రంప్ స్పష్టంగా చెప్పలేదు. ప్రభుత్వ శాఖల్లో ఈ మార్పు ఎలా అమలవుతుందన్న దానిపైనా వివరాలు వెల్లడించలేదు.




# 'ఐమెక్' కారిడార్‌కు అగ్రరాజ్యం మద్దతు

**ఇరాన్ ప్రభావం ఉన్న జలసంధికి దూరంగా ఇంధన రవాణా వ్యవస్థల ఏర్పాటు**

**జీసీసీ దేశాల ప్రతినిధులతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక భేటీ**

న్యూయార్క్: భారత్ నుంచి ప్రారంభమై పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) మీదుగా ఐరోపా ఖండానికి అనుసంధానమయ్యే అత్యంత ప్రాధాన్య ప్రాజెక్ట్ 'ఐమెక్'కు అమెరికా ప్రభుత్వం పూర్తి స్థాయి మద్దతు ప్రకటించింది. ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జరిగిన బహుపక్ష భేటీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... గల్ఫ్ కో–ఆపరేషన్ కౌన్సిల్ ప్రతినిధులతో సమావేశమై ఈ విషయాన్ని వెల్లడించారు.

ఇరాన్ బెదిరింపులకు అడ్డుకట్ట: పొరుగు దేశాల నౌకలపై ఇరాన్ సాగిస్తున్న ఉగ్రదాడులు, బెదిరింపుల నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో ఇంధన సరఫరా మార్గాల్లో విప్లవాత్మక మార్పులు రావాల్సిన అవసరం ఉందని ట్రంప్ ఉద్ఘాటించారు. "ఇరాన్ పట్టున్న జలసంధులకు దూరంగా ఇంధన మౌలిక వసతులను తరలించాలి. అందుకే మా ప్రభుత్వం 'ఐమెక్' కారిడార్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తోంది. చమురును పైప్‌లైన్లు లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తరలించాలి. దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని వేధిస్తున్న భద్రతా సమస్యల నుంచి బయటపడాల్సిన సమయం ఆసన్నమైంది" అని జీసీసీ ప్రతినిధులకు స్పష్టం చేశారు.

**ఏమిటీ 'ఐమెక్' ప్రాజెక్టు?**

'ది ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్' అనేది వివిధ దేశాలను అనుసంధానించే ఒక ప్రసిద్ధ 'మల్టీ మోడల్ కనెక్టివిటీ ప్రాజెక్ట్'. దక్షిణ ఆసియా, పశ్చిమాసియా, ఐరోపా మధ్య రవాణా, సమాచార, ఇంధన మార్గాలను అనుసంధానించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం. 2023 సెప్టెంబరు 9న ఢిల్లీలో జరిగిన జీ20 సదస్సు వేదికగా ఈ చారిత్రాత్మక కారిడార్ ప్రాజెక్ట్‌ను తొలిసారిగా ఆవిష్కరించారు.

## ఇరాన్ విమానాలపై అమెరికా రెండో విడత ఆంక్షలు

బాగ్దాద్/వాషింగ్టన్: ఇరాన్‌పై అమెరికా విధించిన రెండో విడత ఆంక్షలు అమలులోకి రావడంతో మధ్యప్రాచ్యంలో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ ఆంక్షల నేపథ్యంలో ఇరాక్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశ రాజధాని బాగ్దాద్‌లోకి ఇరాన్ విమానాల రాకపోకలను నిలిపివేస్తూ ఇరాక్ పౌర విమానయాన సంస్థ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇరాన్ విమానాలకు ఆశ్రయం కల్పించే లేదా సేవలు అందించే ఏ విమానాశ్రయానికైనా తమ ఆంక్షలు వర్తిస్తాయని అమెరికా ఇప్పటికే స్పష్టం చేసింది. దీంతో బాగ్దాద్ విమానాశ్రయం నుంచి ఇరాన్ విమానాలను నజఫ్ ఎయిర్‌పోర్టుకు తరలించే ప్రతిపాదనపై ఇరాక్ అధికారులు వేగంగా



చర్యలు జరుపుతున్నారు. ఆంక్షల వేళ తక్షణమే తుది నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు అమెరికా తీవ్ర ఒత్తిడి నేపథ్యంలో ఇరాన్ సైతం ముందస్తు చర్యలు చేపట్టింది. ఒమన్ రాజధాని మస్కట్, ఇరాక్‌లోని బాగ్దాద్‌లకు వెళ్లే ఫ్లైట్ సర్వీసులను ఇరాన్ పౌర విమానయాన శాఖ రద్దు చేసినట్లు తస్నీమ్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. ప్రస్తుతం ఇరాన్ ప్రయాణికులను ఒమన్ అనుమతించడం లేదని ఇరాన్ ప్రతినిధి వెల్లడించారు. అయితే ఇస్తాంబుల్ సహా ఇతర అంతర్జాతీయ మార్గాలకు మాత్రం విమాన సర్వీసులు కొనసాగుతాయని తెలిపారు. విదేశీ విమానాశ్రయాల్లో ఇరాన్ విమానాలకు ఇంధనం నింపడం, ల్యాండింగ్ సేవలు అందించడం లేదా టికెట్ల విక్రయాలు చేపట్టడం వంటివి చేయకూడదని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రపంచ దేశాలను హెచ్చరించారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించే విమానాశ్రయాలు, సంస్థలను అంతర్జాతీయ 'డాలర్ నెట్‌వర్క్/వ్యవస్థ' నుంచి శాశ్వతంగా తొలగిస్తామని స్పష్టం చేశారు.

## పీఓకేలో పాక్ అరాచకాలు

### ఐరాసలో ఎండగట్టిన కశ్మీరీ మహిళ

పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో దాయాది దేశం సాగిస్తున్న అణచివేత చర్యలను జమ్మూకాశ్మీర్‌కు చెందిన ప్రముఖ మహిళా సామాజిక కార్యకర్త తస్లీమా అక్తర్ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి సమావేశంలో తీవ్రంగా నిరసించారు. 'అసోసియేషన్ ఆఫ్ టెర్రర్ విక్టిమ్స్ ఇన్ కాశ్మీర్' తరఫున మాట్లాడిన బారాముల్లాకు చెందిన ఆమె, పీఓకేలో క్షీణిస్తున్న మానవ హక్కుల పరిస్థితిపై ఐరాస వేదికగా తీవ్ర ఆందోళన వ్యక్తం



చేశారు. 'పీఓకేలో ఇటీవల ఆర్థిక, పాలనాపరమైన సమస్యలపై పౌరులు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం ఈ ఆందోళనలను అత్యంత క్రూరంగా అణచివేసింది. వందలాది మంది కార్యకర్తలను అరెస్ట్ చేసి, కీలక నేతలను నిర్బంధించింది. ఇంటర్నెట్ సేవలనూ నిలిపివేసి పౌరుల గొంతు నొక్కింది. భద్రతా దళాల కాల్పుల్లో పదుల సంఖ్యలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు" అని తస్లీమా ధ్వజమెత్తారు.

ఐరాస తక్షణం జోక్యం చేసుకోవాలి: పాక్ దళాల ప్రతీకార చర్యలు, నిరసనకారుల హత్యలను తక్షణమే ఆపాలని, నిలిపివేసిన సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు. పీఓకేలో జరిగిన హత్యలపై పారదర్శకమైన స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని, ఈ వ్యవహారంలో ఐరాస మానవ హక్కుల మండలి వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. మరోవైపు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు భిన్నంగా భారత్‌లోని జమ్మూకాశ్మీర్ వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని తస్లీమా అక్తర్ స్పష్టం చేశారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా అక్కడ యువత పురోగతి సాధిస్తోందని, ఉపాధి కల్పనతో పాటు స్థానిక వ్యాపారాలకు ప్రభుత్వం ఎంతో ఊతమిస్తోందని వివరించారు. స్మార్ట్ సిటీ కార్యక్రమాలు, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనతో ప్రాంతీయ అభివృద్ధి మరింత బలోపేతమైందని ఐరాస సభ్య దేశాలకు తెలిపారు.

# ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో పతకం

## చైనాపై ఓటమితో మిగిలిన కాంస్యంతో సరి.. అయినా వరుస విజయాలతో అరుదైన ఘనత




ఆసియా క్రీడల్లో భారత్ మరో పతకం సాధించింది. టీమ్ ఈవెంట్‌లో పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు కాంస్య పతకం దక్కింది. సెమీ ఫైనల్‌లో చైనా చేతిలో భారత్ 1-3 తేడాతో ఓటమి పాలైంది. దీంతో ఫైనల్ చేరే అవకాశం కోల్పోయిన భారత్.. కాంస్యంతో సరిపెట్టుకుంది. అయితే వరుసగా ఆసియా క్రీడల్లో భారత్ రెండోసారి పతకం సాధించడం విశేషం. 2023 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో భారత్ రజతం సాధించిన సంగతి తెలిసిందే. అప్పుడూ ఫైనల్లో చైనా చేతిలోనే ఓడింది. 1982, 1986 ఆసియా క్రీడల్లో కాంస్య పతకాలు సాధించిన తర్వాత, 40 ఏళ్లకు మళ్లీ వరుస ఆసియా గేమ్స్‌ల్లో పతకాలు సాధించి భారత బ్యాడ్మింటన్ జట్టు అరుదైన ఘనత సాధించింది. ప్రపంచ 14వ ర్యాంకర్ లక్ష్యసేన్ తొలి సింగిల్స్‌లో చైనా ఆరో ర్యాంకర్ షి యూకీని ఎదుర్కొన్నాడు. కీలక మ్యాచ్‌లో లక్ష్య తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. వరుస గేముల్లో 16-21, 18-21తో ఓటమి పాలయ్యాడు. దీంతో చైనా 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. తొలి మ్యాచ్‌లో ఓటమితో వెనుకబడిన భారత్‌ను సాత్విక్-చిరాగ్ జోడీ ఆదుకుంది. పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేతలు, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్లు లియాంగ్ వెయ్ కెంగ్-వాంగ్ చాంగ్‌తో తలపడిన భారత జోడీ అద్భుతంగా ఆడింది. 21-11, 22-20తో ప్రత్యర్థి జోడీని ఓడించి భారత్‌ను 1-1తో సమం చేసింది. దీంతో ఫైనల్ ఆశలు చిగురించాయి. మూడో మ్యాచ్‌లో 20 ఏళ్ల ఆయుశ్ శెట్టి బరిలోకి దిగాడు. ప్రపంచ 12వ ర్యాంకర్ లీ షి ఫెంగ్‌తో తలపడిన ప్రపంచ 20వ ర్యాంకర్ ఆయుశ్.. గట్టి పోటీనిచ్చినా విజయం అందుకోలేకపోయాడు. 19-21, 13-21 తేడాతో ఓటమి పాలయ్యారు. దీంతో చైనా 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది.

రెండో డబుల్స్‌లోనూ చైనాదే పైచేయి

భారత్ ఫైనల్ ఆశలు హరిహరన్ అంసకరుణన్-ఎంఆర్ అర్జున్ జోడీపై నిలిచాయి. ప్రపంచ 25వ ర్యాంకులో ఉన్న ఈ జోడీ.. హీ జీ టింగ్-లియు యీ జంటతో తలపడింది. తొలి గేమ్‌ను కోల్పోయిన భారత జోడీ రెండో గేమ్‌లో పుంజుకుని 21-17తో గెలిచింది. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో చైనా జోడీ ఆధిపత్యం ప్రదర్శించింది. 9-21తో భారత జోడీ ఓటమి పాలైంది. దీంతో చైనా 3-1తో విజయం సాధించి ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. భారత్ కాంస్య పతకంతో సరిపెట్టుకుంది.




# ఎట్టకేలకు పతకం సాధించిన భారత్ స్టార్ లిఫ్టర్ మీరాబాయి

ఎట్టకేలకు భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను ఆసియా క్రీడల్లో పతకం సాధించింది. జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో మహిళల 49 కిలోల విభాగంలో ఆమె రజత పతకం గెలుచుకుంది. మొత్తం 198 కిలోలు బరువును ఎత్తిన మీరాబాయి, ఆసియా క్రీడల్లో తన తొలి పతకాన్ని అందుకుంది. ఈ విజయంతో ఆసియా క్రీడల వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు 28 ఏళ్ల తర్వాత పతకం లభించింది. మీరాబాయి చాను మహిళల 49 కిలోల విభాగంలో స్నాచ్‌లో 87 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 111 కిలోలు ఎత్తింది. దీంతో ఆమె మొత్తం 198 కిలోల స్కోరుతో రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది. మీరాబాయి స్నాచ్‌లో 83 కిలోలతో ప్రారంభించి.. ఆ తర్వాత 85, 87 కిలోల బరువులను ఎత్తింది. క్లీన్ అండ్ జర్క్‌లో 111 కిలోల బరువును ఎత్తి రజతాన్ని ఖాయం చేసుకుంది. ఈ విభాగంలో ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్ గమ్ స్వర్ణ పతకం సాధించారు. ఆమె మొత్తం 215 కిలోలు ఎత్తింది. ఆసియా క్రీడల్లో వెయిట్‌లిఫ్టింగ్ పతకం కోసం ఎదురుచూస్తున్న భారత్ 28 ఏళ్ల నిరీక్షణకు తాజాగా మీరాబాయి తెరదించింది. 1998 బ్యాంకాక్ ఆసియా క్రీడల్లో కరణం మల్లేశ్వరి కాంస్య పతకం సాధించిన తర్వాత భారత్‌కు ఈ క్రీడలో మరో ఆసియా క్రీడల పతకం రాలేదు. మీరాబాయి చాను ఇప్పటికే టోక్యో ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలోనూ పతకాలు గెలుచుకుంది. అయితే ఆసియా క్రీడల్లో మాత్రం ఇదే తొలి పతకం.

# హెడ్‌కోచ్‌గా జహీర్ ఖాన్ ఎంపిక అద్భుతం

## సీఎస్కే నిర్ణయంపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కితాబు






ఐపీఎల్ 2027కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ కొత్త హెడ్ కోచ్‌గా టీమిండియా మాజీ స్టార్ పేసర్ జహీర్ ఖాన్‌ను నియమించిన విషయం తెలిసిందే. అయితే జహీర్ ఎంపికకు ముందు పలువురు మాజీ క్రికెటర్ల పేర్లను సీఎస్కే యాజమాన్యం పరిశీలించినట్లు భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ వెల్లడించాడు. గుజరాత్ టైటాన్స్ కోచ్‌గా ఉన్న మరో భారత మాజీ క్రికెటర్ ఆశిష్ నెహ్రా పేరు కూడా ఒక దశలో పరిశీలనలో ఉన్నట్లు తెలిపాడు. 'చాలా మంది కోచ్‌లతో సీఎస్కే చర్చలు జరిపింది. నాకు తెలిసినంతవరకు ఒక దశలో ఆశిష్ నెహ్రా పేరు కూడా పరిశీలనలో ఉంది. అయితే గుజరాత్ టైటాన్స్‌తో నెహ్రా విజయవంతంగా కొనసాగుతున్నాడు. అలాంటి సమయంలో అతడు ఆ జట్టును వీడాల్సిన అవసరం లేదు. ఇద్దరు భారత మాజీ దిగ్గజాలతో పాటు పలువురు విదేశీ కోచ్‌ల పేర్లను కూడా సీఎస్కే పరిశీలించింది. అయితే వివిధ కారణాలతో కొన్ని ఒప్పందాలు కుదరలేదు. కొందరు కోచ్‌లు కేవలం ఏడాది ఒప్పందానికి సిద్ధంగా లేకపోవడం వల్ల చర్చలు ముందుకు సాగలేదు' అని అశ్విన్ వెల్లడించాడు.

జహీర్ ఖాన్‌ను కోచ్‌గా ఎంపిక చేయడంపై అశ్విన్ సానుకూలంగా స్పందించాడు. జహీర్‌కు క్రికెట్‌పై మంచి అవగాహనతో పాటు బౌలింగ్ వ్యూహాలపై పట్టు ఉందని పేర్కొన్నాడు. 'జహీర్ ఖాన్‌ను ఎంపిక చేయడం అద్భుతమైన నిర్ణయం. అతడు అన్ని అంశాల్లోనూ సరిపోతాడు. తెలివైన వ్యక్తి. క్రికెట్ గురించి బాగా తెలుసు. ముఖ్యంగా బౌలింగ్ వ్యూహాలపై మంచి అవగాహన ఉంది. ఆటగాళ్లతో కూడా చక్కగా కలిసిపోగలడు. మరోవైపు ధోనీతో జహీర్‌కు మంచి సంబంధం ఉంది. అతడు యువ ఆటగాళ్లతో కలిసి పనిచేయగలడు. హెడ్ కోచ్‌గా జహీర్‌కు ఇది కొత్త ఆరంభం. అయితే ధోనీతో అతడి అనుబంధం కారణంగా జట్టు ఒకే దిశలో ముందుకు సాగుతుందని భావిస్తున్నా' అని అశ్విన్ పేర్కొన్నాడు.

# బాడ్మింటన్‌లో పతకం ఖాయం చేసుకున్న భారత్

ఆసియా క్రీడల బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకోగా.. మహిళల టీమ్ క్వార్టర్స్‌లో ఓడి ఇంటిముఖం పట్టింది. హోరాహోరీగా సాగిన క్వార్టర్స్‌లో భారత్ 3-0తో జపాన్‌పై గెలిచింది. సింగిల్స్‌లో లక్ష్యసేన్, ఆయుష్ శెట్టితోపాటు డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి గెలిచారు. కాగా, భారత మహిళల జట్టు 1-3తో జపాన్ చేతిలో పరాజయం పాలైంది. సింగిల్స్‌లో పీవీ సింధు, ఉన్నతి హుడా ఓడడంతో భారత్ 0-2తో వెనుకబడింది. కానీ, మూడో మ్యాచ్‌లో డబుల్స్ జంట ట్రీసా జాలీ-గాయత్రి పుల్లెల జంట గెలిచి ఆశలు నిలిపింది. అయితే, నాలుగో మ్యాచ్‌లో తన్వీ శర్మ చిత్తవ్వడంతో భారత ఓటమి ఖరారైంది. ఆసియాడ్‌కు అర్హత సాధించిన ఏకైక జిమ్నాస్ట్ ప్రణతి నాయక్ వాల్ట్ విభాగంలో ఫైనల్‌కు దూసుకెళ్లింది.

# ఐపీఎల్ వేలం వేదిక గోవా!

## భారత్‌లోనే నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయం




ఐపీఎల్ 2027 వేలానికి వేదిక, తేదీలు దాదాపు ఖరారయ్యాయి. ఈసారి వేలాన్ని భారత్‌లోనే నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. డిసెంబర్ మధ్యలో గోవా వేదికగా ఐపీఎల్ 2027 వేలం జరగనుంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో వేలం నిర్వహించే అవకాశముందని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ బుధవారం వెల్లడించారు. 'వేదికగా గోవాను ఖరారు చేశాం. డిసెంబర్ 15, 16 తేదీలు ఖరారయ్యే అవకాశముంది' అని అరుణ్ ధుమాల్ తెలిపారు. ఐపీఎల్ వేలం గత మూడు ఎడిషన్లుగా విదేశాల్లో జరిగింది. దుబాయ్, జెడ్డా (మెగా వేలం), అబుదాబి వేదికలుగా నిలిచాయి. ఈసారి వేలాన్ని తిరిగి భారత్‌కు తీసుకురావాలని ముందుగానే నిర్ణయించినట్లు ధుమాల్ గతంలో వెల్లడించారు. ఐపీఎల్-2027 మినీ వేలం కావడంతో ఒక రోజే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 15 లేదా 16 తేదీల్లో ఏదో ఒక రోజున వేలం జరిగే అవకాశం ఉంది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా కూడా గోవాలో డిసెంబర్‌లో ఐపీఎల్-2027 వేలం నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు భారత్-ఎ, ఆస్ట్రేలియా-ఎ మహిళల మధ్య జరగాల్సిన మ్యాచ్ వేదిక మారింది. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 వరకు ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను మొహాలీకి తరలించారు. భారీ వర్షాల కారణంగా ధర్మశాల మైదానం అవుట్‌ఫీల్డ్ దెబ్బతినడంతో పాటు.. అక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. ఈ మ్యాచ్ ఇక మొహాలీలోని పీసీఏ ఐఎస్ బింద్రా స్టేడియంలో జరగనుంది. ప్రస్తుతం ఇరు జట్ల మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు కూడా ఇదే స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది.

చైతన్య రథం సినిమా

గురువారం 24 సెప్టెంబర్ 2026 X

# అమ్మ వేసిన జడలే నా హీరోకు స్ఫూర్తి..

## 'ది ప్యారడైజ' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఎమోషనల్





టాలీవుడ్ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ'. నేచురల్ స్టార్ నాని హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా విడుదలకు ముందు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన బాల్యపు జ్ఞాపకాలను, సినిమా నేపథ్యాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. ఈ చిత్రంలో నాని పాత్ర అయిన 'జడల' పుట్టుక, పోరాటాలు పూర్తిగా కల్పితమే కావచ్చు... కానీ ఆ పాత్ర తల జడలు, ప్రత్యేకమైన లుక్ మాత్రం తన చిన్ననాటి జ్ఞాపకాల నుంచి పుట్టుకొచ్చినవే అని శ్రీకాంత్ ఓదెల స్పష్టం చేశారు. తాను చిన్నతనంలో పెరిగిన వాతావరణం, చూసిన యథార్థ సంఘటనల ఆధారంగానే ఈ సినిమాలోని అనేక సన్నివేశాలను తెరకెక్కించినట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా తన చిన్ననాటి రోజులను గుర్తుచేసుకుంటూ... తాను ఐదు లేదా ఆరో ఏట వరకు తన 'అమ్మ' ఎంతో ప్రేమగా తన జుట్టును పెంచి, జడలు వేసేదని శ్రీకాంత్ ఓదెల ఎమోషనల్ అయ్యారు. అలా వయసు పెరుగుతున్న కొద్దీ, ఒక కమర్షియల్ సినిమాలో హీరో 70ఎంఎం తెరపై జడలతో ఎలా కనిపిస్తాడనే ఊహ ఎప్పుడూ తన మదిలో మెదులుతూనే ఉండేదని తెలిపారు. కాలం గడిచింది, నేడు ఆ కల నిజమైంది... తన హీరో, నాని అన్నను 'జడల' రూపంలో సిల్వర్ స్క్రీన్‌పై ఆవిష్కరించడం పట్ల ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చిత్రం కేవలం నా బాల్యానికి ప్రతిరూపం మాత్రమే కాదు... ఈ చిత్రమే నా స్వర్గధామం (ది ప్యారడైజ్) అంటూ శ్రీకాంత్ ఓదెల పేర్కొన్నారు. ఎన్నో భావోద్వేగాల కలబోతగా తెరకెక్కిన ఈ అద్భుత దృశ్యకావ్యాన్ని ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండండంటూ, మరికొద్ది గంటల్లోనే ది ప్యారడైజ్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

# మైత్రీ థియేటర్లలో స్నాక్‌గా సర్వపిండి




తెలంగాణ సంస్కృతికి, అచ్చమైన పల్లె రుచులకు పెద్దపీట వేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ 'మైత్రీ థియేటర్స్' అద్భుతమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై కేవలం వెండితెరపై విజువల్ వండర్స్‌ను ఆస్వాదించడమే కాకుండా... తమ థియేటర్లలోనే కమ్మనైన తెలంగాణ పిండి వంటలను ఆస్వాదించే సరికొత్త అనుభూతిని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. ఇందులో భాగంగా, తెలంగాణ ప్రజల అత్యంత ఇష్టమైన సంప్రదాయ వంటకం 'సర్వపిండి'ని ప్రత్యేకంగా మైత్రీ విమల్, మైత్రీ శివగంగ థియేటర్లలో అందుబాటులోకి తెస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది. త్వరలో విడుదల కానున్న భారీ చిత్రం 'ది ప్యారడైజ' ప్రదర్శన సమయంలో, ఇంటర్వెల్ బ్రేక్‌లో ఈ సర్వపిండి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. సినిమా చూస్తూ తెలంగాణ అచ్చమైన రుచిని ఆస్వాదించే ఈ సరికొత్త అనుభూతి సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకోనుంది. ఈ అరుదైన అవకాశం వెనుక సోషల్ మీడియాలో ఎంతో ఆదరణ పొందిన 'బామ్మాస్టోరిస'కు చెందిన 77 ఏళ్ల బామ్మ కృషి ఉంది. తన చేతి వంటతో ఎంతో ప్రేమగా తయారు చేస్తున్న ఈ సర్వపిండి... ఒక చిన్న టిఫిన్ సెంటర్ నుంచి ఏకంగా తెలంగాణలోని బిగ్ స్క్రీన్‌ల వరకు ప్రయాణించడం విశేషం.


# 'వారణాసి' షూటింగ్ పూర్తి!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్‌బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ చిత్రం 'వారణాసి'. గ్లోబల్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. 'వారణాసి'లో మహేష్‌బాబు చేయాల్సిన షూటింగ్ భాగం పూర్తయినట్లు తెలుస్తోంది. దీంతో ఇక ఆయన తదుపరి పనులపై దృష్టి పెట్టేందుకు సిద్ధమవుతున్నారనే చర్చ మొదలైంది. అయితే చిత్ర బృందం నుంచి ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం జరుగుతున్న చిత్రీకరణ ప్రకారం 'వారణాసి' ప్రధాన షూటింగ్ అక్టోబర్ మొదటి వారంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే భారీ స్థాయి నిర్మాణం కావడంతో షూటింగ్ పూర్తయిన తర్వాత కూడా పోస్ట్ ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక పనులకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సినిమా కథ, నేపథ్యం, పాత్రల వివరాలను చిత్ర బృందం పూర్తిగా రహస్యంగా ఉంచుతోంది. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు, టైటిల్‌కు సంబంధించిన సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా మహేష్‌బాబు పాత్ర ఎలా ఉండబోతోంది? ప్రియాంక చోప్రా పాత్ర ఏ స్థాయిలో ఉంటుంది? పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతోంది? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తి పెంచుతున్నాయి.

# సంగీత దిగ్గజం ఇళయరాజాకు ఆస్ట్రేలియాలో అరుదైన గౌరవం

## 50 ఏళ్ల సంగీత ప్రస్థానానికి గుర్తుగా ప్రత్యేక తపాలా బిళ్ల విడుదల



భారతీయ చలనచిత్ర రంగానికి చెరిపేయలేని సేవలందించిన దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన పురస్కారం దక్కింది. సినిమా పరిశ్రమలో ఆయన 50 ఏళ్ల సుదీర్ఘ సంగీత ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆస్ట్రేలియా పార్లమెంట్ ఒక ప్రత్యేక స్మారక తపాలా బిళ్లను విడుదల చేసింది.తనకు దక్కిన ఈ సమున్నత గౌరవంపై ఇళయరాజా తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "తమిళనాడులోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన నాకు, ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో ఇలాంటి గౌరవం దక్కడం తీవ్ర భావోద్వేగానికి గురిచేస్తోంది. నా 50 ఏళ్ల ప్రస్థానాన్ని స్మరించుకుంటూ తపాలా బిళ్లను విడుదల చేసిన విక్టోరియన్ ప్రభుత్వ ఆర్థిక మంత్రి ఎన్వర్ ఎర్డోగాన్‌కి, పార్లమెంటు సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన పేర్కొన్నారు. తన సంగీత ప్రయాణంలో భాగస్వాములైన వారిని స్మరించుకుంటూ, "నా సంగీతానికి ప్రాణం పోసిన కళాకారులకు, తరతరాలుగా నా స్వరాలను ఆదరిస్తున్న కోట్లాది మంది శ్రోతలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని వీడియో సందేశంలో తెలిపారు. కాగా ఇటీవల ఇళయరాజా సంగీతం అందించిన మరాఠీ చిత్రం 'గోంధళ' ఆస్కార్ పురస్కారాల్లో 'ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిలిం' కేటగిరీలో భారత్ తరపున అధికారికంగా ఎంపికైన సంగతి తెలిసిందే.

# బిడ్డను దత్తత తీసుకుంటా - శృతి హాసన్



వివాహ వ్యవస్థపై, పెళ్లి పేరిట చేసే విలాసవంతమైన ఖర్చులపై ప్రముఖ నటి శృతి హాసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నటి సోహా అలీ ఖాన్ నిర్వహించిన ఒక పోడ్‌కాస్ట్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.'నాకు తోడు (స్నేహం/బంధం) అంటే ఎంతో ఇష్టం. కానీ పెళ్లి పేరిట సమాజం కోసమని హంగులు, ఆడంబరాలకు పోయి భారీగా ఖర్చు చేయడం, సంతకాల కాగితాలకే పరిమితం కావడం నచ్చదు. అంత ధనం వెచ్చించి వేడుకలు చేసుకునే బదులు, ఆ డబ్బును ఛారిటీకి ఇచ్చి ఎంతో మందికి సహాయం చేయవచ్చు" అని శృతి అభిప్రాయపడ్డారు. గతంలో తాను ఒకసారి వివాహం చేసుకునేంత వరకు వచ్చి వెనక్కి తగ్గానని ఆమె వెల్లడించారు. వివాహ బంధానికి తాను వ్యతిరేకం కాదని, అయితే తనకంటూ ఉన్న వ్యక్తిగత గుర్తింపును పెళ్లి పేరిట మార్చుకోవడం ఇష్టం లేదని తెలిపారు. మాతృత్వంపై ఉన్న ఆసక్తిని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో బిడ్డను దత్తత తీసుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు శృతి హాసన్ స్పష్టం చేశారు.

# 'జార్జ్ క్రిష' శర్వానంద్ సరసన మానస వారణాసి



యంగ్ హీరో శర్వానంద్, సీనియర్ దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'జార్జ్ క్రిష'. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర, అజయ్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో శర్వానంద్ సరసన కథానాయికగా మాజీ 'మిస్ ఇండియా' మానస వారణాసి ఎంపికయ్యారు. ఈ మేరకు చిత్ర బృందం బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. పూర్తిస్థాయి కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులకు పండుగ వాతావరణాన్ని అందిస్తుందని నిర్మాతలు తెలిపారు. వెండితెరపై శర్వానంద్, మానస వారణాసి కొత్త జోడీ ముచ్చటగా ఉండటమే కాకుండా, వీరి కాంబినేషన్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2027 జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు.